



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY






SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 33 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ బుధవారం 9 అక్టోబర్ 2024 పేజీలు : 12 వెల : 2/-


## హర్యానాలో బీజేపీ హ్యాట్రిక్ విన్



**హర్యానా :** దేశంలో రెండు రాష్ట్రాల ఫలితాలు ప్రజలందరికీ ఉత్కంఠ కలిగించాయి. దేశాన్ని ఏలే బీజేపీ ఈ రెండు రాష్ట్రాలలో ఎలా తన రాజకీయ ప్రదర్శన చేస్తుంది అన్నది అందరిలోనూ ఆసక్తి బాగా పెరిగిపోయింది. దానికి కారణం కాశ్మీర్ లో 370 ఆర్టికల్ ని రద్దు చేసిన తరువాత తొలిసారి జరిగిన ఎన్నికలు. అంతే మిగతా 2లో..

### కేజ్రీ సొంత రాష్ట్రం

## హర్యానాలో సున్నా

### ఢిల్లీలోనూ 'ఆప్'సోపాలే



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** 'హరియాణా..' అటు పంజాబ్ తో ఇటు ఢిల్లీతో సరిహద్దులను పంచుకునే రాష్ట్రం.. ఇక్కడ ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే హరియాణా చుట్టూ ఉన్న ఆ రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నది ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)నే. అయితే, హరియాణాలో గత ఎన్నికల్లో పోటీ చేసిన ఆమ్ ఆద్మీ పార్టీకి వచ్చింది అటుఇటుగా ఒక్క శాతం ఓట్లే. ఇవి నోటా కంటే కాస్త ఎక్కువ అంతే.. సాధించిన మిగతా 2లో..



## ఇసుక పోయి.. లిక్కర్ వచ్చే

# ధాం.. ధాం.. ధా...!

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఇప్పుడు కీలకమైన కనక వర్షం కురిపించే మద్యం దుకాణాల వ్యవహారంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా వేళ్లు-కాళ్లు పెట్టేస్తున్నారు. "తమ్ముళ్లు మారాలి. నేనిదే చెబుతున్నా. మీరు ప్రభుత్వ పాలసీల్లో జోక్యం చేసుకోవద్దు. మీకు ఆదాయం వచ్చే మార్గాలు నేను చూపిస్తా" ఖచ్చితంగా నెలన్నర కిందట పార్టీ ఎమ్మెల్యేలతో నిర్వహించిన సమావే శంలో సీఎం చంద్రబాబు గట్టిగా తేల్చి చెప్పిన మాట ఇది. ఆయన ఉద్దేశం ఉచిత ఇసుకలో జోక్యం వద్ద ని, కొత్తగా ప్రవేశ పెట్టనున్న మద్యం విధానంలోనూ వేలు పెట్టొద్దనే! ఇలా చేస్తే.. కూటమి సర్కారు కష్టం బూడిదలో పోసిన పన్నీరు అవుతుందన్నది ఆయన ఆవేదన. కానీ, తమ్ముళ్లు మహా ముదుర్లు! ఎవరూ తక్కువ కాదు. ఎక్కడికక్కడ అన్ని విషయాల్లోనూ వేళ్లు పెట్టేస్తున్నారు. విపరీతంగా కెలికేస్తున్నారు. కొన్ని కొన్ని విభాగాల్లో కాంట్రాక్టు ఉద్యోగులను కాలం తీరకముందే తప్పించేసి.. తమ వారిని అప్పాయింట్‌మెంటు చేసుకుంటున్నారు. ఈ రచ్చ డిప్యూటీ సీఎం పవన్ వరకు చేరింది. ఇక, ఇసుక విషయంలో ఎంత తక్కువ చెప్పుకొంటే అంత మంచిది అన్నట్టుగా పరిస్థితి ఉంది. చంద్రబాబు హెచ్చరికలను కూడా ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇక, ఇప్పుడు కీలకమైన కనక వర్షం కురిపించే మద్యం దుకాణాల వ్యవహారంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు కూడా వేళ్లు-కాళ్లు పెట్టేస్తున్నారు. నేరుగానే బెదిరింపులు చేస్తున్నారు. ఎంతగా అంటే.. టీడీపీపై ఈగైనా వాలనివ్వని మీడియా కూడా సహించలేనంతగా తమ్ముళ్లు బరితెగించేస్తున్నారు. ఎక్కడికక్కడ ముందే గల్లా పెట్టెలు తెరిచేశారు. "నువ్వు మద్యం దుకాణానికి దరఖాస్తు చేస్తున్నావంటగా.. ముందు మా లెక్క తేల్చు" అంటూ వ్యాపారులను హడలెత్తిస్తున్నారు. దీంతో ప్రైవేటు మద్యం వ్యాపారానికి పోటెత్తే వ్యాపారులు గమ్ముగా ఉండిపోతున్నారు. మరికొన్ని జిల్లాల్లో ఎమ్మెల్యేల తనయులు, సతీమణులు కూడా రంగంలోకి దిగిపోయారు. అంతా తామై చక్రం తిప్పుతున్నారు. దుకాణం కోసం దరఖాస్తు చేసే వారి నుంచి సొమ్ములే కాదు.. తర్వాత ఆ దుకాణం ఏర్పాటు చేశాక మిగతా 2లో..



## జగన్ కేరాఫ్ తాడేపల్లి ?

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వైసీపీ అధినేత మాజీ సీఎం జగన్ తాడో పేడో తేల్చుకునే నేతగా జనాలకు కనిపించ బట్టి ఆయనకు అంతా గతంలో నీరాజనం పట్టారు. అక్కడ ఏటికి ఎదురీదే నైజమే సూపర్ ఫ్యాన్ మెయిల్ ని క్రియేట్ చేసింది. 2014 నుంచి 2019 దాకా జగన్ నిర్వహించిన విపక్ష పాత్ర అమోఘం అని కూడా చెప్పాల్సిందే. ఆనాడు ఆయన హైదరాబాద్ లోని లోటస్ పాండ్ లో ఉండేవారు. కానీ మిగతా 2లో..

## హర్యానా 'హ్యాండి'చ్చింది !



**హర్యానా :** తొందరపడి ఒక కోయిల ముందే కూసింది' అన్నట్లు హర్యానా ఎన్నికల ఫలితాలపై ఎగ్జిట్ పోల్ అంచనాలు, ఈ ఉదయం వెలువడిన తొలి ఫలితాలను చూసి దేశవ్యాప్తంగా సంబరాలకు పిలుపునిచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటర్లు ఊహించని ఝలక్ ఇచ్చారు. తొలి ఫలితాలలో ఏకంగా 50కి పైగా స్థానాలలో లీడ్ లో ఉన్న కాంగ్రెస్ ఆ తర్వాత 36 స్థానాలకు పరిమితం అయింది. బీజేపీ 48 స్థానాలలో మిగతా 2లో..

## ప్లాన్-బీలో పవన్ ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రాజకీయాల్లో ప్లాన్ ఏ బీసీడీ ఇలా చాలా ఉండాలి. ఎందుకు అంటే రాజకీయమే అంత. ఎపుడు ఏమి జరుగుతుందో ఎవరికీ తెలియదు. ప్లాన్ ఏ అనుకుని వెళ్తే అది రివర్స్ కావచ్చు. అపుడు వెంటనే ప్లాన్ బీ కి వెళ్లేలా ప్లాన్స్ ఉండాలి. ఈ విషయాలు అన్నీ తెలిసిన వారు కాబట్టే చంద్రబాబు రాజకీయంగా అర్ధ శతాబ్ద కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుంటున్నారు. రాజకీయం మిగతా 2లో..




(మొదటిపేజీ తరువాయి)

## హాట్రిక్ విన్

కాదు దేశంలోని మిగిలిన రాష్ట్రాలలో కంటే ఎక్కువగా కాశ్మీర్ అభివృద్ధి కోసం గత అయిదేళ్లలో కేంద్రం స్పెషల్ గ్రాంట్స్ ని సైతం వెచ్చించి ఖర్చు చేసింది. అక్కడ అభివృద్ధి కళ్ళ ముందు కనిపిస్తోంది. దానికి ప్రజలు అంగీకరిస్తున్నారు కూడా. అయితే కాశ్మీర్ లోయలో మాత్రం బీజేపీకి ఒక్క సీటు దక్కలేదు. జమ్మూలోనే ఉన్న 43 సీట్లలోనే బీజేపీ గెలుచుకుంటూ వస్తోంది. అలా 29 దాకా సీట్లతో అతి పెద్ద పార్టీగా ఉంది. ఇక కాశ్మీర్ లో మొత్తం సీట్లు 90 అయితే మరో అయిదురుగుని లెఫ్టినెంట్ గవర్నర్ నామినేట్ చేస్తారు. వారంతా బీజేపీకి చెందిన వారే ఉంటారు అనడంతో సందేహం లేదు. అలా బీజేపీ ఈసారి బలమైన ప్రతిపక్ష పాత్రను కాశ్మీర్ లో పోషించబోతోంది. ఇక నేషనల్ కాన్ఫరెన్స్ కాంగ్రెస్ కూటమి మ్యాజిక్ ఫిగర్ ని సాధించి అధికారం అందుకోవడానికి సిద్ధంగా ఉంది. అయితే కాశ్మీర్ జమ్మూ ను కేంద్ర పాలిత ప్రాంతాలుగా కేంద్రం ఉంచింది. దాంతో కాశ్మీర్ లో పరిస్థితి కూడా అచ్చం ఢిల్లీ మాదిరిగానే ఉంటుంది. ఇంకా ఎక్కువగానే ఉంటుంది అని చెప్పాలి. లెఫ్టినెంట్ గవర్నర్ ద్వారా కేంద్రం తన పరోక్ష అధికారాలను చలాయించే అవకాశాలు కూడా ఉన్నాయి అని అంటున్నారు. 2019లో జమ్మూ కాశ్మీర్ లో రాష్ట్ర హోదా రద్దు చేసి కేంద్ర పాలిత ప్రాంతంగా చేసి కేంద్రం చట్టం చేసింది. దాంతో ఇపుడు బీజేపీకి ఇది అడ్వాంటేజ్ గా మారబోతోంది. అక్కడ ప్రజలు నెగ్గించిన ప్రభుత్వం అధికారంలో ఉంటుంది. కానీ అదే సమయంలో అపరిమితమైన అధికారాలు ఏవీ ఉండవు. లెఫ్టినెంట్ గవర్నర్ కేంద్ర పాలిత ప్రాంతాలలో కీలకంగా ఉంటారు అన్నది తెలిసిందే. నిజానికి బీజేపీ కనుక కాశ్మీర్ లో అధికారం అందుకుంటే రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని అనుకుంది. కానీ ఫలితాలు తేడా కొట్టడంతో బీజేపీ ఆ ఆలోచనలు చేయదని అంటున్నారు. దాంతో కాశ్మీర్ లో కూటమి ప్రభుత్వం పరిమితమైన అధికారాలలో పాలన చేయాల్సి ఉంటుంది అని అంటున్నారు. మరో వైపు కాశ్మీర్ లో మరింత పట్టు సాధించేందుకు బీజేపీ తనకు దక్కిన ఈ అవకాశాన్ని అధికారాన్ని మార్చుకుంటుందని అంటున్నారు. ఇంకో వైపు చూస్తే ఉగ్రవాదం గతంతో పోలిస్తే కాశ్మీర్ లో బాగా తగ్గింది. కానీ ఇంకా అది ఉంటూనే ఉంది. ఇపుడు అక్కడ లోకల్ పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్ అధికారంలోకి రావడంతో ఏ విధంగా ఉండబోతోంది అన్నది కూడా తేలుతుంది అని అంటున్నారు. అదే విధంగా కాశ్మీర్ ని అంత తేలిగ్గా బీజేపీ వదిలిపెట్టదని అంటున్నారు కాశ్మీర్‌ని తన పరోక్ష నియంత్రణలో ఉంచుకునే అక్కడ ఎంతమేర కూటమి ప్రభుత్వం ఉండాలో అంతవరకే ఉండనిస్తుంది అని అంటున్నారు. ఏది ఏమైనా ఇల్లు అలకగానే సంబరం కాదు అన్నట్లుగానే కూటమి పరిస్థితి ఉంటుందా అన్న చర్చ అయితే ఉంది. కాశ్మీర్ విషయంలో బీజేపీ ఇప్పటికి సగం విజయమే సాధించింది, ఇంకా పూర్తి విజయం సాధించాల్సి ఉందని అక్కడి ఫలితాల తరువాత బీజేపీ నేతలు అంటున్నారు. ఆ ఫలితాలు వచ్చేవరకూ కాశ్మీర్ కి రాష్ట్ర హోదా అన్నది దక్కదు అనే అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## హర్యానాలో సున్నా

సీట్లు సున్నా. కాగా, హరియాణాలో గత ఎన్నికల నాటికి ఢిల్లీలో మాత్రమే అధికారంలో ఉన్న ఆప్.. ఈసారి పంజాబ్ లోనూ పవర్ లో ఉంది. కానీ, హరియాణాలో మాత్రం రాత మారలేదు. సొంతంగా బరిలో దిగి.. హరియాణాలో కాంగ్రెస్ ఏడు సీట్లు ఇస్తామని చెప్పినా ఆప్ సొంతంగా బరిలో దిగింది. 90కి 88 స్థానాల్లోనూ పోటీ చేసింది. కానీ, ఒక్కచోట కూడా విజయం సాధించలేదు. ఇక సాధించిన ఓట్ల శాతం ఏమైనా పెరిగిందో లేదో చూడాలి. వాస్తవానికి ఈ ఎన్నికల ముందే ఆప్ అధినేత, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ జైలు నుంచి బయటకు వచ్చారు. హరియాణాలో ప్రచారం కూడా చేశారు. కానీ, ఏమీ సాధించలేకపోయారు. కాగా, ఇండియా కూటమి పార్టీలైనప్పటికీ కాంగ్రెస్, ఆప్.. ఈ ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేశాయి. తద్వారా ఓట్లు చీలి బీజేపీ బాగుపడిందని చెప్పొచ్చు. ప్రభుత్వ వ్యతిరేకత తమకు కలిసివస్తుందని కాంగ్రెస్ భావించగా.. ఆప్ దానిని దెబ్బకొట్టింది. ఢిల్లీలో ఏంజరుగుతుందో? త్వరలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అక్కడ ఏం జరుగుతుందోననే ఆసక్తి నెలకొంది. ఆప్ మరోసారి గెలుస్తుందా? అనేది చెప్పడం కష్టమే అంటున్నారు. కేజ్రీవాల్ పై పడిన అవినీతి మరక అంత సులభంగా తొలగదనేది రాజకీయ విశ్లేషకుల మాట. దీంతోపాటు తాజాగా హరియాణాల ఫలితాల అనంతరం కేజ్రీ మాట్లాడారు. ఎన్నికల్లో అతివిశ్వాసం పనికిరాదని వ్యాఖ్యానించారు. 'ఎన్నికలు వస్తున్నాయి. మనం తేలిగ్గా తీసుకోకూడదు. ఎప్పుడూ అతివిశ్వాసంతో ఉండకూడదనేది హరియాణా ఎన్నికలు నేర్పిన పాఠం" అని కార్యకర్తలకు సూచించారు. కేజ్రీ సొంత రాష్ట్రం.. ఆప్ అధినేత కేజ్రీవాల్ కార్యక్షేత్రం ఢిల్లీ అయినా.. ఆయన సొంత రాష్ట్రం హరియాణానే. కానీ, వరుసగా రెండు ఎన్నికల్లోనూ ఆ పార్టీ హరియాణాలో ఖాతా తెరవలేదు. దేశంలో ఎక్కడెక్కడో గెలిచిన హరియాణాలో చేతులెత్తేయడం ఎంతైనా కేజ్రీకి ఇబ్బందికరమే. కాగా, హరియాణా ఎన్నికల్లో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుని ఉంటే ఆప్ కనీసం ఖాతా అయినా తెరిచేదని.. బీజేపీని ఓడించే అవకాశం కూడా ఉండేదని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## జగన్ కేరాఫ్ తాడేపల్లి ?

ఏపీలోనే దాదాపుగా ఆ అయిదేళ్ళూ గడిపారు. ఏ సమస్య వచ్చినా వెంటనే వాలిపోయేవారు. నాటి టీడీపీ ప్రభుత్వాన్ని గడగడలాడించే వారు. జగన్ వస్తున్నారు అంటే అప్పట్లో ఫుల్ అటెన్షన్ మీడియాకు ఉండేది. ప్రభుత్వం కూడా అప్రమత్తం అయ్యేది. ఇపుడు చూస్తే జగన్ లో ఆ ఫైర్ కనిపించడం లేదు అని అంటున్నారు. జగన్ అన్న లీడర్ ఒకసారి ఒక డెసిషన్ తీసుకుంటే ఆరు నూరు అయినా అది జరిగి తీరాల్సిందే. ఆయన ఒక టూర్ పెట్టుకుంటే అక్కడికి వెళ్ళి తీరాల్సిందే. కానీ జగన్ ఇటీవల కాలంలో రెండు పర్యటనలను క్యాన్సిల్ చేసుకున్నారు. అది కూడా సరైన రీజన్లు లేకుండానే. ఆయన గత నెల 27న తిరుమల రావాలనుకున్నారు. కాలినడకన స్వామి వారిని దర్శించుకోవాలని అనుకున్నారు. అయితే జగన్ పర్యటన పట్ల కూటమి నేతలు నిరసనలు తెలిపారు. హిందూ సంస్థలు కూడా రంగంలోకి దిగాయి. ఒక విధంగా కొంత ఉద్రిక్తత అయితే తిరుపతిలో ఏర్పడింది. సెక్షన్ 30ని అమలు చేశారు. దాంతో జగన్ తన పర్యటనను వాయిదా వేసుకున్నారు. అయితే జగన్ రాజకీయంగా ఇక్కడే తప్పు చేశారు అని అంటున్నారు. ఆయన తిరుమల వెళ్లాలీ అంటే శ్రీవారిని దర్శించుకోవాలీ అంటే డిక్లరేషన్ ఇవ్వాలి అని డిమాండ్ చేస్తూనే ఆందోళన చేశారు. దానికి చెక్ పెట్టేందుకు జగన్ హుందాగా ఒక మాజీ సీఎం గా డిక్లరేషన్ ఇచ్చేస్తే కూటమి డిఫెన్స్ లో పడేది కదా అన్న చర్చ కూడా ఉంది. అంతే కాదు అప్పటికే మనో భావాలు దెబ్బ తిని ఉన్న హిందువులు కూడా వైసీపీ పట్ల జగన్ పట్ల సాఫ్ట్ కార్నర్ చూపించే వీలు ఉండేది కదా అన్న ప్రశ్నలూ వచ్చాయి. కానీ జగన్ మాత్రం అలా చేయలేదు. పైగా ఆయన తనను తిరుమల రాకుండా అడ్డుకున్నారు అని మీడియా సమావేశం పెట్టి విమర్శించారు. అయితే ఆయన డిక్లరేషన్ ఇవ్వకూడదనే తన టూర్ రద్దు చేసుకున్నారు అని కూటమి నేతలు అంతా కౌంటర్లు వేశారు. అదే జనంలోకి బలంగా వెళ్ళిపోయింది. ఇక ఆ తరువాత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తన కుమార్తెతో డిక్లరేషన్ ఇప్పించి జగన్ చేసిన తప్పు ఏంటో లోకానికి చాటడం ద్వారా కార్నర్ చేశారు. దాంతో జగన్ తిరుమల టూర్ రద్దు అన్నది ఆయనకే బూమరాంగ్ అయింది అన్న ప్రచారమూ సాగింది. ఇక చూస్తే లేటెస్ట్ గా పుంగనూరు టూర్. జగన్ ఈ నెల 9న పుంగనూరు వెళ్ళి హత్యకు గురి అయిన బాలిక అస్పియా కుటుంబాన్ని పరామర్శించాల్సి ఉంది. అయితే జగన్ ఈ విషయంలో కూడా చురుకుగా స్పందించలేదని అంటున్నారు. ఎందుకంటే అస్పియా కిడ్నాప్ అయింది సెప్టెంబర్ 29న, ఆమె చనిపోయింది అని తెలిసింది అక్టోబర్ 2. అంటే జగన్ పెట్టుకున్న పరామర్శ షెడ్యూల్ ఎంత లేట్ గా ఉందో అర్ధమవుతోంది అంటున్నారు. బాలిక హత్య జరిగింది అన్నది తెలిసిన వెంటనే జగన్ వెళ్ళి ఆ కుటుంబాన్ని ఓదారిస్తే వైసీపీ చిత్తశుద్ధి బయటపడేది అని అంటున్నారు. ఇక పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిధున్ రెడ్డి పరామర్శించారు కూటమి ప్రభుత్వం అలెర్ట్ అయింది. వరసబెట్టి ముగ్గురు మంత్రులు బాలిక ఇంటికి వెళ్ళి పరామర్శించారు. చంద్రబాబు కూడా ఫోన్ ద్వారా వారిని పరామర్శించి భరోసా ఇచ్చారు. దీంతోనే జగన్ వచ్చి చేసేది ఏముంది అని టూర్ రద్దు చేసుకున్నారా అన్న చర్చ కూడా ఉంది. మంత్రులు వచ్చి వెళ్ళినా ఒక ప్రతిపక్ష నేతగా జగన్ పరామర్శించి ఉంటే బాగుండేది అన్న మాట వినిపిస్తోంది. ఇక పుంగనూరు లో కూడా జగన్ టూర్ సందర్భంగా ఉద్రిక్తతలకు ఆస్కారం ఉంటుందని ఆయన రాక ముందు ఆంక్షలు పెడతారని కూడా ప్రచారం సాగింది. మరి ఈ ప్రచారం వల్ల కూడా టూర్ క్యాన్సిల్ అయిందా అన్న చర్చ కూడా ఉంది. ఏది ఏమైనా జగన్ టూర్ పెట్టుకుంటే సహజంగా కూటమి ప్రభుత్వం ఇబ్బంది పెట్టేలాగే చూస్తుంది. మరి దానిని ఆలోచించి టూర్లు క్యాన్సిల్ చేసుకుంటే ఎలా అని అంటున్నారు. ఇదే తీరున టూర్లు రద్దు చేసుకుంటూ పోతే కేరాఫ్ తాడేపల్లిగానే మిగిలిపోయే ప్రమాదం ఉంది అని అంటున్నారు. మొత్తానికి జగన్ రెండు టూర్లు ఇటీవల కాలంలో రద్దు కావడం మాత్రం ఒక చర్చగానే ఉంది.

# మీ సమస్య చెప్పండి... మేము పరిష్కరిస్తాం

### ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతాం.. ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తాం.. ప్రజా దర్బార్‌లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమండ్రి, విశ్వంవాయిస్ న్యూస్ :** మీ సమస్యను మాకు చెప్పండి... ఆ సమస్య పరిష్కారం కోసం మేము కృషి చేస్తాం అంటూ రాజమండ్రి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ప్రజలకు భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు స్థానిక క్వారీ సెంటర్‌లో 41, 42, 43, 44, 45, 46, 47, 48, 49, 50 డివిజన్లకు సంబంధించి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఆయా డివిజన్లకు చెందిన ప్రజలు అశేషంగా హాజరై తమ సమస్యలు పరిష్కరించాలంటూ అర్జీలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు అందచేశారు. ముఖ్యంగా పెన్షన్లు, రేషన్ కార్డు, ప్రభుత్వ ఇంటి స్థలం తదితర సమస్యలు పరిష్కరించాలంటూ ప్రజలు అర్జీ పెట్టుకున్నారు. ప్రజలు విన్నవించిన సమస్యలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఓపిగ్గా వింటూ అర్జీలు స్వీకరించి ఆయా శాఖల అధికారులకు ప్రజల సమస్యలు పరిష్కరించాలంటూ సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన అర్జీల్లో కొన్నింటిని ఇక్కడనే పరిష్కరించడం జరుగుతుందని, మరి కొన్నింటిని ఆయా శాఖలు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తారని ఆయన తెలిపారు. ప్రధానంగా ఎక్కువమంది ప్రజలు పెన్షన్లు కొరకు దరఖాస్తులు చేసుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వ నూతన పెన్షన్లు ఇవ్వకపోగా, ఉన్న పెన్షన్ దారులను అనర్హులుగా గుర్తించడంతో పాటు అర్హులైన ఏ ఒక్కరికి పెన్షన్ అందించలేదన్నారు. అదేవిధంగా ప్రజలు రేషన్ కార్డు కొరకు కూడా దరఖాస్తులు చేసుకుంటున్నారని తెలిపారు. రేషన్ కార్డు లేకపోవడం వలన ప్రభుత్వం అందించే ఏ పథకానికి లబ్ధిదారులుగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు అర్హత ఉండదన్నారు. గత ప్రభుత్వంలో అర్హులైన వారికి కూడా రేషన్ కార్డు మంజూరు చేయక పోవడంతో అమ్మఒడి, హౌసింగ్ వంటి పథకాలకు అర్హులైన లబ్ధిదారులకు అందలేదని చెప్పారు. ప్రజల వద్దకే పాలన దిశగా ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రజల వద్దకే వచ్చి ఆయా ప్రాంతాల్లోని సమస్యలను తెలుసుకుంటున్నారన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలు చేయడంలో ప్రజాభీష్టం మేరకే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టి ఆదిశగా ప్రభుత్వం ప్రజా దర్బార్ వేదిక ద్వారా అమలు చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రజా దర్బారులో ఇచ్చిన అర్జీలతోపాటు ఈ కార్యక్రమానికి రానివారు ఎవరైనా ఉంటే వారి సమస్యలను వారి పరిధిలోని సచివాలయంలో అందజేయాలని వాటిని కూడా పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు. ముఖ్యంగా ప్రజలు పెన్షన్లు, రేషన్ కార్డ్, ఇళ్ల స్థలాల గురించి అడుగుతున్నారని వారి అర్హతను బట్టి అందించే క్రమంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు చేపడతానని ప్రజలకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, టిఎన్‌టియూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే శ్రీనివాసరావు, నాయకులు బుడ్డిగ రాధా, స్థానిక నాయకులు కొయ్యల రమణ, మొకమాటి సత్యనారా యణ, కంటిపూడి శ్రీనివాస్, మరుకుర్తి రవి యాదవ్, మళ్ల వెంకటరాజు, దుత్తరపు గంగాధర్, రాచపల్లి ప్రసాద్, అగురు ధన్‌రాజ్, తురకల నిర్మల, బేసరి చిన్ని, దినేష్, కేబుల్ మురళి, మండల రవి, ప్రకాష్, పాలవలస భద్రం, వింజరపు శంకర్, కానేటి ప్రభుదాస్, కానేటి కృపామణి, నేమాలి శ్రీను, నగరపాలక సంస్థ అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## హర్యానా 'హ్యాండి'చ్చింది !

ఆధిక్యం ప్రదర్శిస్తుంది. హర్యానా ఫలితాలపై కాంగ్రెస్ నేతలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. కానీ ఫలితాలు తారుమారు కావడంతో కాంగ్రెస్ నేత జైరామ్ రమేష్ ఈసీ ఎన్నికల ఫలితాలను అప్ డేట్ చేయడం లేదని, దీని వెనక ఏదైనా వత్తిడి ఉందా ? అని ట్వీట్ చేశారు. ఎంపీ శశిథరూర్ ఈ ఫలితాలు అస్సలు ఎగ్జిట్ పోల్స్ ను నమ్మే పరిస్థితి లేకుండా చేశాయని, తమకు హర్యానా మీద ఎన్నో ఆశలు ఉన్నాయని అన్నారు. హర్యానాలో 90 శాసనసభ స్థానాలు ఉండగా, బీజేపీ 46, కాంగ్రెస్ 36, ఇండియన్ లోక్ దళ్ 2, బీఎస్పీ 1, స్వతంత్రులు 3 స్థానాలలో ముందంజలో ఉన్నాయి. కర్ణాటకలో 5 గ్యారంటీలు, తెలంగాణలో ఆరు గ్యారంటీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ హర్యానా ఎన్నికలలో ప్రతీ మహిళకు నెలకు 2000, వృద్ధాప్య, వికలాంగ, వితంతు పెన్షన్లు నెలకు 6000, 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు, 300 యూనిట్ల కరెంటు ఫ్రీ, పేదలకు 100 గజాల ప్లాట్, 3.5 లక్షల రొండు గదుల ఇండ్లు, 25 లక్షల ఆరోగ్య భీమా వంటి ఏడు గ్యారంటీలను ఎన్నికల్లో హామీ ఇచ్చింది. కానీ ప్రజలు మాత్రం కాంగ్రెస్ పార్టీని విశ్వసించలేదు. దీంతో ఈ ఫలితాలు మహారాష్ట్ర ఎన్నికల ఫలితాల మీద ప్రభావం చూపుతాయా అన్న ఆందోళన కాంగ్రెస్ పార్టీలో మొదలయింది.

## ప్లాన్-బీలో పవన్ ?

అంటే మరు క్షణం ఏమి జరుగుతుందో తెలియదు. ఇక్కడ మిత్రులు శత్రువులు ఎవరూ శాశ్వతం కాదు, రాజకీయంగా మనుగడ సాగించాలంటే ప్లాన్స్ సిద్ధం చేసుకోవాలి. అదే విధంగా ఎన్ని చేసినా తన మూల సిద్ధాంతం మారలేదు అని జనాలను పార్టీ జనాలను నమ్మించగలగాలి. చంద్రబాబు అయితే 2018లో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకున్నారు. దానికి ఆయన చెప్పిన రీజన్. బీజేపీని ఎదుర్కోవాలంటే అంతా కలవాలి అని. గతంలో కాంగ్రెసేతర పక్షాలు ఉండేవి. ఇపుడు బీజేపీయేతర పక్షాల రాజకీయం అవసరం అని జనాలకు చెప్పగలిగారు. దాంతో ఏ కాంగ్రెస్ కి అయితే బద్ధ వ్యతిరేకంగా ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారో ఆ కాంగ్రెస్ తో టీడీపీ చేతులు కలిపినా పెద్దగా ఇబ్బంది అయితే రాలేదు. ఇక అయిదేళ్ళు తిరగకుండానే బాబు మళ్లీ బీజేపీతో చేతులు కలిపారు. 2024లో అధికారంలోకి వచ్చారు ఎవరేమి అనుకున్నా ఆయన పట్టించుకోలేదు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తోంది. ఏపీ బాగుపడాలి అంటే కేంద్ర సాయం ముఖ్యమని ఏపీ జనాలకు ఫుల్ క్లారిటీతో చెప్పగలిగారు. ఇక ఈ బంధం ఎన్నాళ్ళు అంటే ఏమో చెప్పలేరు. ఏపీ ప్రయోజనాలే తనకు పరమావధి అని బాబు ఒకటికి పది సార్లు చెబుతూ వస్తున్నారు. దాంతో కేంద్రంలో రాజకీయం మారి ఇండియా కూటమి అధికారంలోకి వచ్చినా ఏపీ కోసం అని మద్దతు ఇచ్చినా ఇవ్వవచ్చు అని అంటున్నారు. అలా బాబు వద్ద ప్లాన్ బీ కూడా రెడీగా ఉంటుందని సెటైర్లు ఉన్నాయి. సరే రాజకీయంగా అపర చాణక్యుడు చంద్రబాబు కాబట్టి ఆయన ఆలోచనలను ఊహించడం కూడా కష్టమే. ఇక జనసేన అధినేత విషయానికి వస్తే ఆయన కూటమిని కట్టించి ఏపీలో వైసీపీని ఓడించడంలో సక్సెస్ అయ్యారు. అలా పవన్ ఎంతో వ్యూహంగా ఆలోచించారు అని అంతా అనుకున్నారు. కానీ రాజకీయం ఎపుడూ అలాగే ఉండదు కదా బీజేపీ మూడవసారి మెజారిటీ రాకున్నా మిత్రుల అండతో అధికారంలోకి వచ్చింది. మరి 2029 ఏమిటి అన్నది కూడా ఉండాలి కదా. అలా అని బీజేపీని దూరం చేసుకోమని కాదు. బీజేపీకి వత్తాసుగా ఉండేలా వీర హిందూత్వను పుచ్చుకుని జనంలో పెద్ద గొంతుకతో వస్తే రేపటి రోజున బొమ్మ తిరగబడితే అపుడు పరిస్థితి ఏంటి అన్నది కూడా చూడాలి కదా అంటున్నారు. అఫ్ కోర్స్ పవన్ తిరుపతి సభలో తనకు సనాతన ధర్మం కంటే ఏదీ ముఖ్యం కాదు ఆఖరుకు తన రాజకీయం కూడా అని చెప్పేశారు అనుకోండి. కానీ ఆయన నిర్మించిన జనసేనలో అలాంటి పరిస్థితి ఉందా. పార్టీలో చేరిన వారు చేరబోయే వారు కూడా అలాగే అనుకోరు కదా. వారంతా జనసేన మరింతగా విస్తరించాలని అధికారంలోకి వచ్చి పవన్ సీఎం కావాలని కూడా భావిస్తారు కదా. ఇక పవన్ ఇంతలా కుండబద్ధలు కొట్టేశాక ఎడమ వైపునకు వస్తే ఇబ్బందే అంటున్నారు. ఆయన రైటిస్ట్ పాలిటిక్స్ ని చాలా క్లియర్ ఎంచుకున్నారు అని అంటున్నారు. అయితే టీడీపీ న్యూట్రల్ పాలిటిక్స్ చేస్తోంది. రేపటి రోజున బీజేపీకి ఆదరణ తగ్గితే లౌకిక రాగం కూడా అందుకోవడానికి సిద్ధంగా ఉందని అంటున్నారు. పవన్ ఈ రోజు సనాతన ధర్మం అంటూ గర్జించి రేపు లౌకిక వాదం అన్నా లేక వేరే విధంగా మాట్లాడినా లోకం మెచ్చుతుందా అన్నదే కదా ప్రశ్న. ఇక పవన్ మీద కమలం ఆశలు బోలెడు పెట్టుకుంది. ఏపీతో పాటు దక్షిణాదికి ఆయననే ముందు పెట్టి తాంజ్ రాజకీయ గోదారి ఈదాలని అనుకుంటోంది. పవన్ ప్రస్తుతం రైటిస్ట్ పాలిటిక్స్ నే చేస్తున్నారు అని ఆయన ప్రత్యర్థులు ఆరోపిస్తున్న నేపథ్యంలో ఆయనకు బీజేపీ నమ్మకమైన మిత్రుడు అంటున్నారు. 2029 నాటికి ఏమైనా తేడా వస్తే ఏపీలో టీడీపీ ఇండియా కూటమిలో చేరితే అంత సులువుగా పవన్ వెళ్ళలేరు. పైగా మోడీని మించిన వారు ఎవరూ లేరని వీర భక్తిని ప్రదర్శిస్తున్న పవన్ బీజేపీతో కలసి 2029లో పోటీ చేయాల్సి ఉంది. సో పవన్ కి ఉన్నది ఒకే ప్లాన్ అదే ప్లాన్ ఏ అని అంటున్నారు. చూడాలి మరి ఈ మధ్యలో ఏమి జరుగుతుందో.

## ధాం.. ధాం.. ధా... !

దానిలోనూ తమకు 'వాటా' కావాలని హుకుం జారీ చేస్తున్నారు. దీనిలో పెద్ద తలకాయలే ఉండడం.. మాజీ మంత్రులే ఉండడం ఇప్పుడు అత్యంత విస్మయం కలిగిస్తోంది. ఇంత జరుగుతున్నా.. సామాన్య ప్రజలు సైతం అర్థం చేసుకుంటున్నా.. పార్టీ అధిష్టానం కానీ, ప్రభుత్వం కానీ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుండడం గమనార్హం.

**ఉచిత ఇసుక... ఆదిలోనే హంస పాదు!** : ఇసుక విధానాన్ని మార్పులు చేసిన సీఎం చంద్రబాబు.. అందరికీ ఉచితంగానే దీనిని అందిస్తామని ప్రకటించారు. దీనివల్ల భవన నిర్మాణ రంగం పెద్ద ఎత్తున పుంజుకుంటుందని కూడా చెప్పుకొచ్చారు. గతంలో వైసీపీ చేసిన తప్పుడు పనుల కారణంగా ఇసుక విధానం లోపభూయిష్టంగా మారి.. అప్పటి అధికార పార్టీ నాయకులు దోచుకునేందుకు అవకాశం ఏర్పడేలా చేసిందని కూడా చంద్రబాబు విమర్శలు గుప్పించారు. దీంతో ఉచిత ఇసుకపై ప్రజలు భారీగా ఆశలు పెట్టుకున్నారు. ఈ విధానం అమల్లోకి వచ్చి రెండో నెల వచ్చేసినా.. దీనిపై ఇంకా విమర్శలు, వ్యతిరేకత వస్తూనే ఉంది. వైసీపీ హయాంలో కంటే ఇప్పుడే ఇసుక రేట్లు ఎక్కువగా ఉన్నాయన్నది ప్రధాన విమర్శ. దీనికి తోడు.. ఇసుక బుక్ చేసుకునేందుకు గతంలో ఎలాంటి ఇబ్బందులు ఉండేవి కాదు. కానీ, ఇప్పుడు ఇసుకను బుక్ చేసే క్రమంలోనే పెద్ద ఎత్తున ఇబ్బందులు వస్తున్నాయి. కనీసం డిగ్రీ చదవి ఉంటే తప్ప.. ఇసుకను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునే వెసులుబాటు లేకపోవడం గమనార్హం. లాగిన్ దగ్గర నుంచి ఇసుకను బుక్ చేసుకునే వరకు కూడా సామాన్యులు అగచాట్లు పడుతున్నారు. నిజానికి ఇసుక విధానంలో దళారుల ప్రమేయాన్ని లేకుండా చేస్తామని చంద్రబాబు చెప్పారు. దీని వల్ల ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఇసుకను అందుబాటులోకి తీసుకువస్తామని కూడా తెలిపారు. కానీ, వాస్తవం ఏంటంటే.. ఇసుక కోసం ఆన్‌లైన్ లో బుక్ చేసుకోవాలంటే.. దళారులను ఆశ్రయించక తప్పని పరిస్థితి ఏర్పడింది. ముఖ్యంగా గ్రామీణ, నగర, పట్టణ ప్రాంతాల్లో కూడా.. ఇసుకను బుక్ చేసుకునే విధానంపై సామాన్యులకు అవగాహన లేకుండా పోయింది. విధానం కూడా కష్టతరంగానే ఉంది. ఫోన్‌కు ఓటీపీ మాత్రమే కాదు.. తర్వాత.. పాస్ వర్డ్ మార్చుకోవడం.. ఇసుకను బుక్ చేసుకోవడం వంటి లెంగ్తీ ప్రాసెస్ అయిపోయాయి. అంతేకాదు.. అందులో ఉన్న ఇంగ్లీష్‌ను అర్థం చేసుకుని.. బుక్ చేసుకోవడం సామాన్యులకు కష్టసాధ్యంగా కూడా మారింది. దీంతో సహజంగానే బుక్ చేసేందుకు దళారులు రెడీగా ఉంటున్నారు. ఇక్కడ కూడా చిత్రం ఏంటంటే.. టన్ను ఇసుకను బుక్ చేసేందుకు రూ.50 చొప్పున వసూలు చేస్తున్నారు. పది టన్నుల ఇసుకను బుక్ చేయాలంటే.. సామాన్యులు రూ.500 ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇక, ఆత ర్వాత.. ఉండే తిప్పలు వేరేగా ఉన్నాయి. ఎలా చూసుకున్నా.. ఉచిత ఇసుకను ప్రకటించిన సర్కారు.. దీనిలోని మంచి చెడులను వదిలేయడం.. సామాన్యుల కేంద్రంగా ఈ విధానాన్ని అమలు చేయకపోవడం విమర్శలకు తావిస్తోంది.

### బాటసారులకు అన్నార్తులకు ఆకలి తీర్చిన

# దేవత డొక్కా సీతమ్మ

### రోటరీ క్లబ్ ఆఫ్ ఐకాన్స్ చాప్టర్ ప్రెసిడెంట్ రొటేరియన్ తీగెలరాజా




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** మంగళవారం ఉదయం అన్నదాత కరుణామూర్తి డొక్కా సీతమ్మ జయంతి సంధర్బంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంధర్బంగా రోటరీ క్లబ్ ఆఫ్ ఐకాన్స్ చాప్టర్ ప్రెసిడెంట్ రొటేరియన్ తీగెలరాజా మాట్లాడుతూ ఆ మహాతల్లి ఎంతోమంది బాటసారులకు అన్నార్తులకు ఆకలి తీర్చిన దేవత,ఆమె సేవాభావమునకు దౌర్జన్యాలకు ఆదిపత్యాలకు కరుడుగట్టిన బ్రిటిష్ వారు కూడా కరిగి ఆమె సేవలను గుర్తించి ఆమెను లండన్ దేశానికి ఆహ్వానించారు, కానీ ఆ మహాతల్లి సున్నితంగా తిరస్కరించినారు,ఆమె స్పూర్తితో నేడు అనేక మంది అన్నదాన, కార్యక్రమాలు నిర్వహించుచున్నారు. ఇటువంటి స్ఫూర్తిదాతలను స్మరించుకొనుట మన బాధ్యత భావితరాలకు మార్గదర్శకం ఆమె జయంతి సందర్భంగా ఆమెకు రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఐకాన్స్ ఘన నివాళిని అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ రొటేరియన్ ఇమ్మని వెంకట్ ,డైరెక్టర్ రొటేరియన్ గ్రంధి రాజా రోటరీ నెంబర్స్ పాల్గొన్నారు.

## ఎడిటర్ వాయిస్

### జస్ట్ ఆస్కింగ్!

'సమాజంలో కులం- సమాజాంతరాల్లో కులం/ కులంలో కులం- మతంలో కులం/ గుడిలో కులం- బడిలో కులం/ పెళ్లిలో కులం- ప్రేమలో కులం' అంటారు కవి శంబూక. 'జైళ్లలోనూ కులం ఖైదీలకు చెప్పే పనుల్లోనూ కులం' వుందన్న విషయాన్ని 'జై భీమ్' సినిమాలో కళ్లకు కట్టినట్లు చూపిస్తే, నిజ జీవితంలో వేళ్లూనుకొని వున్న కుల వివక్ష జైళ్లలోనూ వుందని, ఆ వివక్షకు ముగింపు పలకాలని, కులం ఆధారంగా పనిని వేరు చేసి కేటాయించే పద్ధతులను విడనాడాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానిం చడం మరోసారి దేశవ్యాప్తంగా చర్చనీయమైంది. మనకున్న కులం భాష- సంస్కృతం. దానికి మరో పేరు దేవభాష. 19వ శతాబ్దం వరకూ శూద్ర, పంచములకి చెందిన ఎవ్వరూ ఈ దేవభాషను నేర్చుకోరాదనే పైశాచిక అంశాలుండేవి. మనకున్న కులం ఫిలాసఫీ- బ్రాహ్మణ మతం. దానికి మరో పేరు వేదాంతం. మనకున్న కులచట్టం- మనుధర్మ శాస్త్రం. ఇది వేల ఏళ్లుగా మన భౌతిక, మానసిక జీవితాన్ని నిర్దాక్షిణ్యంగా శాసిస్తూ వచ్చింది. భారతదేశం నా మాతృభూమి- భారతీ యులంతా నా సహోదరులన్న సోదరభావాన్ని ఈ కులమతాల సంస్కృతి విషపూరితం చేసింది. తరతరాల మానవ మేధస్సుకు మేకులు కొట్టిన ఈ సంస్కృతి, దేశ ప్రజల ప్రగతికి శిలువ వేసింది. 'నేను పుట్టక ముందే/ దేశద్రోహుల జాబితాలో/ నమోదైంది నా పేరు' అంటారు ఖాదర్ మొహియుద్దీన్. అలాగే..పుట్టుకతో పడిన కుల వివక్ష ముద్ర పుట్టుమచ్చలా మరణం వరకూ వెంటాడుతోంది. కుల వ్యవస్థను అసహ్యించు కుంటున్నట్లు నటిస్తూ, అభ్యుదయం గురించి కోతలు కోస్తూ, అంతర్నాటకమాడే ప్రబుద్ధులు నేడు అవతరించారు. జాతి నరనరాన్ని నమిలివేస్తున్న కులతత్వాన్ని తిరిగి పునరుద్ధరించాలనే మతోన్మాద భావజాలాన్ని సనాతన ధర్మం అంటూ భుజాని కెత్తుకోవడం అంటే ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను నిరం కుశంగా అణగదొక్కడం కాదా? సనాతన ధర్మం, హిందూ సంస్కృతి వంటి అర్థం తెలియని పదాలను వల్లె వేస్తారేగాని, ఆ ధర్మాల లోతుగాని, మతం ఎత్తిన అవతారాలుగాని తెలుసుకోరు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

## అర్జీల స్వీకరణ.. సత్వరమే న్యాయం చేసే దిశగా కృషి

- పోలీసు పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం కార్యక్రమంలో 34 అర్జీల స్వీకరణ.
- నిర్దేశించిన సమయంలో చట్టపరిధిలో అర్జీలు పరిష్కరించాలి.
- జిల్లా ఎస్పీ డి. నరసింహా కిషోర్





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం' '(పి.జి.ఆర్.ఎస్)కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నిర్వహించి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి, వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకుని, వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చినారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశ మందిరం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అర్జీలకు నాణ్యతతో పాటు నిర్ధేశించిన సమ యంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి నాణ్యతతో చట్ట పరిధిలో వాటినీ పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నేటి పోలీసు "పి.జి.ఆర్.ఎస్" కార్యక్రమానికి 34 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు, దొంగతనం కేసులు మరియు ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించడమైనది. ఈ ప్రజా సమస్యల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ(లా అండ్ ఆర్డర్) అల్లూరి వెంకట సుబ్బరాజు, సబ్ ఇన్స్పెక్టర్ అలీ ఖాన్, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రామచంద్రపురంలో నూతన ఆర్డీఓ, ఎంపీడిఓ బాధ్యతలు స్వీకరణ

**రామచంద్రపురం విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం నూతన ఆర్డీఓగా ఖాతిబ్ కౌసర్ బానో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. రామచంద్రపురం పట్టణంలో నూతనంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నూతన ఎంపీడిఓ గా పద్మజోతి పదవి బాధ్యతలు స్వీకరించారు. అలానే కపిలేశ్వరపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు నూతన ఎంపీడీఓ గా జాయిన్ అయిన కె.రత్న కుమారి ని మరియు నూతనంగా జాయిన్ అయిన పరిపాలనాధికారి జి.రాజేంద్ర ప్రసాద్ మర్యాద పూర్వకంగా కలిసిన మండల ప్రజా పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, జూనియర్ అసిస్టెంట్లు మరియు ఇతర సిబ్బంది. ఈ సందర్భంగా రామచంద్రపురం నియోజక వర్గం మండల ప్రజా పరిషత్ సిబ్బంది మరియు జూనియర్ అసిస్టెంట్లు తదితరులు శుభాకాంక్షలు తెలియజేసారు.



## ఇన్ చార్జిని మార్చే యోజనలో టిడిపి

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి పొత్తులు భాగంగా రాజానగరం నుంచి జనసేన పార్టీ అభ్యర్థిగా బత్తుల బలరామకృష్ణ పోటీ చేసి గెలుపొందారు. దీంతో టిడిపి ఇన్చార్జ్ బొడ్డు వెంకటరమణ చౌదరి వర్గీయులు ద్వార కామయి కన్వెన్షన్ హాల్లో ఎంపీ అభ్యర్థిగా దగ్గుబాటి పురందేశ్వరి పని చేయ కార్యక్రమంలో ఫ్లెక్సీల విభాగంలో బొడ్డు వర్గం అందరు నానా హంగామా సృష్టించారు. అనంతరం రాజమండ్రిలో ఎన్నికల శంఖారావంలో వెంకటరమణ చౌదరికి ఎమ్మెల్యే సీటు కేటాయించాలని కోరుతూ ఆందోళన చేస్తూ టిడిపి అధినేత చంద్రబాబు మీదకు దూసుకు వెళ్లడంతో అధినేత చంద్రబాబు బొడ్డు వెంకటరమణ చౌదరిపై అసహనంగా ఉన్నట్టు టిడిపిలో చర్చ జరుగుతుంది. అక్టోబర్ నెలలో రాజమండ్రిలో నెలకొల్పిన ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాజమండ్రి ఎంపీ పురందరేశ్వరి చంద్రబాబు రాజమండ్రి ఎయిర్పోర్ట్ లో దిగి



బ్లడ్ బ్యాంకు రోడ్డు మార్గంలో ప్రయా ణించారు. ఆ కార్యక్రమానికి వెంకటరమణ చౌదరి వెళ్ళకుండా గైర్ హాజరయ్యారు. రాజనగరం టిడిపి ఇన్చార్జిగా ఉన్నప్పటికీ అటు ఎమ్మెల్యే సీటు గాని నామినేటెడ్ పదవి ఇవ్వలేదని కోపంతో నియోజకవర్గంలో క్యాడర్ను పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన రాదని ఆదేశాలు ఇచ్చారని చర్చించు కుంటున్నారు. ఇటీవల జరిగిన పలు కార్యక్రమాలకు హాజరు కాక పోవడంపై నియోజకవర్గంలో చర్చ జరుగుతోంది.

వెంకట రమణ చౌదరి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండటంతో నియోజకవర్గ ఇన్చార్జిలను మార్చే యోచనలో టిడిపి అధిష్టానం ఉన్నట్లు వార్తలు వెలువడుతున్నాయి. వైసీపీ ఓటమికి ప్రధాన కారణం కార్యకర్తలకు సరైన గుర్తింపు దక్కకపోవడమేనని చర్చ నడిచింది ఈ నేపథ్యంలో అటువంటి ఇబ్బంది టిడిపిలో రాకుండా చర్యలు తీసుకునేందుకు చంద్రబాబు సమయతమవుతున్నట్టు తెలుస్తోంది నియోజకవర్గం చేసేందుకు పలువురు ఇన్చార్జిలను మార్చాలని యోజన ఉండటం తెలుస్తోంది దసరా తర్వాత ముఖ్య న్యాచురల్ తో చర్చించి దీనిపై నిర్ణయం తీసుకో నున్నట్లు సమాచారం.

## పామర్రు పోలీస్ వారి హెచ్చరిక

### దసరా సెలవులకు ఉరెళ్తున్నారా ఈ జాగ్రత్తలు తీసుకోండి

**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :** పామర్రు దసరా సెలవులు సందర్భంగా ఊరు వెళ్లె కుటుంబాలు మీ యొక్క విలువైన బంగారు, వెండి, నగదును సాధ్యమైనంత వరకు బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలని, మీరు మీ ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లేవారు పోలీసుస్టేషన్ లో సమాచారం ఇవ్వాలని పామర్రు ఎస్సై షేక్ జానీ భాష తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ దసరా సెలవుల నేపథ్యంలో వేరే ప్రాంతాలకు వెళ్ళే ఆయా గ్రామాల వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఊళ్లకు వెళ్లే వారు ముందస్తు జాగ్రత్తలు తీసు కోవాలన్నారు. ఇళ్ళకు తాళం వేసి సొంత గ్రామాలకు వెళ్లే వారు ఇళ్ళల్లో బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, డబ్బులు ఉంచవద్దని తెలిపారు. దొంగతనాలు జరగకుండా గస్తీ పోలీసులు ఆయా ప్రాంతాలలో రాత్రి వేళ ప్రత్యేక నిఘా ఉంచుతామని తెలిపారు. కొందరు తమ బ్యాగుల్లో నగదు, బంగారు, ఇతర ఆభరణాలను ఉంచుకుని బస్సుల్లో ఇతర వాహ నాలలో ప్రయాణం చేసే సమయంలో దొంగతనాలు జరిగే అవకాశం



ఉంది. కావున తగిన జాగ్రత్తలు పాటించాలి. అత్యవసర సమయాలలో డయల్ 112 కు ఫోన్ చేసి సమాచారం అందిం చాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్న పోలీసులకు తెలియపరచాలని వారి యొక్క బండి నంబర్ ను గుర్తించాలని మరియు దసరా పండగకి ఊర్లు వెళ్లేవారు పోలీసు శాఖకు సంబంధించిన ఎల్ ఎచ్ ఎమ్ఎస్ అనగా ( లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం) అనే సదుపాయాన్ని ప్రజలు విని యోగించుకోవాలని, ఈ సదుపాయం ద్వారా మీరు ఊరు వెళ్లిన సందర్భాలలో మీ ఇంట్లో విలువైన వస్తువులు ఉన్న యెడల పోలీసు వారికి సమాచారం ఇస్తే వారు మీ ఇంటికి మూడు రోజులకు లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం ద్వారా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయుదురు అని గ్రామస్తులకు తెలియ పరచుచు న్నాము. గ్రామంలో దేవీ నవరాత్రుల మండపాలు ఏర్పాటు చేసిన కమిటీ మెంబర్లు అమ్మవారి మండపాల వద్ద ఉండే హుండీలలో ఉన్న డబ్బును ఏ రోజుకు ఆ రోజు తీసి కమిటీ మెంబర్ భద్రపరచుకోవాలని మరియు అమ్మవారికి అలంకరించిన బంగారు వెండి నగలను ఏరోజుకారోజు భద్రపరచుకోవాలని అంతేకాక మండపాల వద్ద ప్రతిరోజు రాత్రి సమయాలలో కమిటీకి సంబంధించిన ఇద్దరు వ్యక్తులు పడుకోవాలని కమిటీ మెంబర్స్ కు తెలియజేయడమైనది.

## జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**కాకినాడ క్రైమ్ : విశ్వం వాయిస్ న్యూస్**

కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు 50 మంది ఫిర్యాదు దారులు హాజరై తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా తెలియజేశారు ప్రజల నుండి జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, సంబంధిత పోలీస్ అధికారులతో నేరుగా మాట్లాడి,





సకాలంలో సమస్యలు పరిష్కరించవలసిందిగా ఆదేశాలు, సూచనలు ఇచ్చారు.


జిల్లా పోలీస్ కార్యాలయానికి రాలేనటువంటి ప్రజలు జిల్లాలోని పోలీస్ స్టేషన్లలోను, సర్కిల్ కార్యా లయాలలోను, సబ్ డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని, ఆ ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదులుగానే పరిగణించి, సకాలంలో సత్వర న్యాయం చేయడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన శ ఎంజేవి భాస్కర రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆదర్శ ఐఎఎస్ అధికారి ఎస్.ఆర్. శంకరన్ 14వ వర్ధంతి సందర్భంగా వామపక్షాల నివాళి

**కాకినాడకలెక్టరేట్ :విశ్వం వాయిస్ న్యూస్**

ఐఎఎస్ అధికారిగా చిరస్మరణీమైన సేవలు అందించిన ఆదర్శనీయుడు ఎస్.ఆర్.శంకరన్ అని వామపక్షాల నాయకులు కొనియాడారు. శంకరన్ 14 వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఉదయం కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో ఉన్న ఆయన విగ్రహానికి ముందుగా అంబేద్కర్ ఉద్యమ సీనియర్ నేత అయితాబత్తుల రామేశ్వరరావు పూలమాల వేసారు. అనంతరం సిపిఐ రాష్ట్ర నాయకులు దేగా ప్రభాకర్, సిపిఎం జిల్లా నాయకులు ఎం. రాజశేఖర్, కెఎస్ శ్రీనివాస్, న్యూ డెమోక్రసీ నాయకులు జె. వెంకటేశ్వర్లు, గుబ్బల ఆదినారాయణ తదితరులు పూల మాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజికంగా ఉన్నత తరగతిలో జన్మించిన శంకరన్ ఐఎఎస్ అధికారిగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని





తెలిపారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్, సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, 1/70 చట్టం, వంటి అనేక చట్టాల రూపకల్పనలో ఆయన క్రియాశీల పాత్ర పోషించిందన్నారు. నగ్జలైట్ ఉద్యమాన్ని శాంతి భద్రతల సమస్యగా కాకుండా రాజకీయ, ఆర్థిక, సామాజిక సమస్యగా చూడాలని, ప్రభుత్వం చర్చలు జరపడానికి శంకరన్ మధ్యవర్తిగా వ్యవహరించారని, ఈ కృషిలో బొజ్జా తారకం కూడా ఉన్నారని తెలిపారు. త్రిపుర లో వామపక్ష ప్రభుత్వ కాలంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసి, అత్యంత సాధారణ జీవితం గడిపారని, పద్మ విభూషణ్ అవార్డు ను కూడా సున్నితంగా తిరస్కరించారని తెలిపారు. శంకరన్ సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో నాయకులు పలివెల వీరబాబు, మలక వెంకట రమణ, టి. నాగేశ్వరరావు, సిహెచ్. పద్మ, ఎన్.ఈశ్వరి, రాణి, తోకల ప్రసాద్, కె. వీరబాబు, ఎం.వి.రమణ, సిహెచ్. అజయ్ కుమార్, మేడిశెట్టి వెంకట రమణ, టి.రాజా, ఏడుకొండలు, పి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 10 తర్వాత ఏపీలో భారీ వర్షాలు!

### మూడు తుపాన్లు ఏర్పడే అవకాశం

### ముప్పు పొంచి ఉండొచ్చు అంటున్న..వాతావరణ శాఖ

**అమరావతి :విశ్వం వాయిస్ న్యూస్**

ఇటీవల ఎండలకు మండిపోతున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురుఅందించింది వివరాల్లోకెళ్తే అరేబియాలో 1, బంగాళాఖాతంలో 2 తుపాన్లు ఏర్పడే అవకాశం ఉందంటున్న వాతావరణ శాఖ నిపుణులు కోస్తా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా ఆదివారం పలు



జిల్లాల్లో కురిసిన వర్షాలు ఏపీకి అమరావతి వాతావరణ కేంద్రం కీలక వర్ష సూచన చేసింది. బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, ఈ ప్రభావంతో రాగల 3 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడొచ్చని అప్రమత్తం చేసింది.

మరోవైపు ఈ నెలలో అరేబియా సముద్రంలో 1, బంగాళాఖాతంలో 2 తుపాన్లు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు. ఈ తుపాన్ల ప్రభావంతో ఈ నెల 10 తర్వాత కోస్తా జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు.

# విశ్వ వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

కాకినాడ తూర్పు గోదావరి డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

బుధవారం/ అక్టోబర్/9/2024

www.viswamvoice.com




## వెంకటేశ్వరస్వామి వారి ఆలయం తాత్కాలిక ట్రస్ట్ బోర్డు ఇంచార్జి చైర్మెన్‌గా జంగా అబ్బాయి వెంకన్న




**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్**

అమలాపురం పట్టణం, శ్రీ శ్రీదేవి శ్రీ భూదేవి శ్రీ శ్రీ శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి ఆలయం తాత్కాలిక ట్రస్ట్ బోర్డు ఇంచార్జి చైర్మెన్ గా, అమలాపురం పట్టణం, మహిపాల వీధి వాస్త వ్యులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ జంగా అబ్బాయి వెంకన్న నియ మితులైన సందర్భంగా వారికి శుభాభినందనలు తో, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు నల్లా మల్లిబాబు, దున్నాల వాసు, మీడియా శ్రీను గంధం, కొమ్ముల ఆదిబాబు తదితరులు శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్ర మంలో ఆలయ ఈ.ఓ. దునబోయిన సాయిబాబు ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి 3 కోట్ల 33 లక్షలతో అలంకరణ





**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** శరన్న వరాత్రి మహోత్సవాల్లో భాగంగా అమలాపురం మెయిన్ రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారు మంగళవారం శ్రీ మహాలక్ష్మి అమ్మవారి అలంకారణలో భక్తులకు దర్శనం ఇచ్చారు గర్భాలయము, అంతరాలయము, ముఖ మండపము 3 కోట్ల 33 లక్షల రూపాయల నూతన కరెన్సీ నోట్లతో అలంక రింపబడి భక్తులకు దర్శనము ఇచ్చారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి వైశ్య సంఘం, ఉత్సవ కమిటీ అధ్యక్షులు నంబూరి సత్యనారాయణమూర్తి, కార్యదర్శి నంబూరు నరేష్, కోశా ధికారి కొమ్మూరి వేంకటాచల ప్రసాద్, ఉత్సవ కమిటీ చైర్మన్ అప్పన వీరన్న, పచ్చిగోళ్ళ సోమరాజు, నూలు శ్రీనివాసులు తెలిపారు కావున భక్తులందరూ శ్రీ మహా లక్ష్మీదేవి అలంకారణలో నూతన కరెన్సీ నోట్లతో అలంక రింపబడిన అమ్మవారిని భక్తులు దర్శించి తరించారు అంతే కాకుండా అయోధ్య శ్రీ కోదండ రామునికి సమర్పించబోయే రామ ధనస్సును కూడా భక్తులు దర్శిం చవలసినదిగా తెలిపారు.

## రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ చైర్మనుగా తోట మెహర్ సుధీర్



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ చైర్మనుగా కాకినాడ జిల్లా కాకినాడ శాసనసభ నియోజకవర్గం జనసేన పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ తోట మెహర్ సుధీర్ సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. విజయవాడలోని రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమక్షంలో ఉదయం 11.30 గంటలకు ఆయన తన ప్రమాణ స్వీకారంతో పదవీ బాధ్యతలను చేపట్టారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు అతిధిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ తోట మెహర్ సుధీర్ మృదు స్వభావి, సేవాతత్పరుడు, నీతి, నిజాయితీ, ఉన్నత విద్యార్హతలు గల నేతని ప్రశంసించారు. ఆందుకనే ఆయన చేసిన సేవలను గుర్తించి జనసేనాని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సిఫార్సుల మేరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోట మెహర్ సుధీర్ ను రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ చైర్మనుగా మెహర్ సుధీర్ ను రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ చైర్మనుగా నియమించడం వల్ల ప్రజలకు ఆ శాఖ ద్వారా నిత్యావసర వస్తువులు సక్రమంగా, సకాలంలో అందుతాయని, అదేవిధంగా సంస్థ కొనుగోలు చేసే ధాన్యం విధానంలో కూడా రైతులకు, కౌలు రైతులకు న్యాయం జరుగు తుందని, ఎన్.డి.ఎ. సంకీర్ణ ప్రభుత్వంలో రైతులకు, ప్రజలకు పూర్తి న్యాయం జరుగు తుందని జ్యోతుల శ్రీనివాస్ తన ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నల్లం శ్రీనివాసు టబుల్లెట్ వాసుఊ, దుర్గాడ గ్రామ పంచాయతి వార్డు సభ్యులు వెలుగుల సతీష్, మొగిలి శ్రీను, జ్యోతుల సీతరాంబాబు, ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన నాయకులు మేకల కృష్ణ, సఖినాల లచ్చుబాబు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండగ పేరిట పంచాయతీ వారోత్సవాలు నిర్వాహనపై దిశా నిర్దేశం

### జిల్లా కలెక్టర్ అర్ మహేష్ కుమార్





**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :**

అమలాపురం అక్టోబర్ 8: పల్లెకు ఊపిరి పోసిన పథకంగా పేరొంది ఉభయ తారకమైన ప్రయోజనాలే లక్ష్యంగా దిగ్విజయంగా కొనసాగుతున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా) మెటీరియల్ కాంపోనెంట్ ద్వారా ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు పల్లె పండగ పేరిట పంచాయతీ వారోత్సవాలు నిర్వహి స్తూ ప్రజాప్రతి నిధుల సమన్వయంతో పనుల నిర్వహణకు సంబం ధించి భూమి పూజ కార్యక్రమాలు నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడిం చారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పంచా యతీరాజ్ గ్రామీణ అభి వృద్ధి శాఖల మంత్రి కె పవన్ కళ్యాణ్, పం చాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ లు అమరావతి నుండి వివిధ జిల్లాల కలెక్టర్లు, పంచాయతీ రాజ్ ఆర్డబ్ల్యూ ఎస్ ఇంజనీర్లు నరేగా అధికారుల తో పల్లె పండుగ పంచా యతీ వారోత్సవాల నిర్వహణ పై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆగస్టు 23వ తేదీ జిల్లా వ్యాప్తంగా ఏకకాలంలో గ్రామ సభలు నిర్వహించి తీర్మానిం చిన పనులకు సంబంధించి మెటీరియల్ గ్రాంట్ ద్వారా పనులకు పరిపాలన, సాంకేతిక ఆమోదాలు తెలుపుతూ వెబ్సైట్లో అప్లోడ్ చేసిన పనులను ఈ వారం రోజులు పాటు గ్రౌండింగ్ చేయాలని అధికారులకు ఇంజనీర్లకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ 50.21 కోట్లు మం జూరు కాగా, వీటితో 953 పనులకుగాను రూ 52. 03 కోట్ల మేర పరిపాలన సాంకేతిక అనుమతుల కొరకు ప్రతిపాదించడం జరిగిందన్నారు. ప్రభు త్వం వారం రోజులు పాటు పల్లె పండగ పంచా యతీ వారోత్సవాలు కొరకు సంకల్పించిందని ఈ వారం రోజుల్లో నిర్దేశిత పనులను సంబంధిత ప్రజా ప్రతినిధులు భాగ స్వామ్యంతో ప్రారంభించి సంక్రాంతి నాటికి పూర్తి చేస్తూ ఆయా వసతులను ప్రజలకు అందుబా టులో తేవాలన్నదే ప్రభు త్వ ప్రధాన ఉద్దేశమన్నా రు. ఉపాది హామీ చట్ట ప్రకారం పని ప్రదేశాలలో వేతన జీవులకు వసతు లు కల్పిస్తూ సరాసరి పని దినాలు సరాసరి వేతనా లు కల్పించాలని ఆదేశిం చారు. అదేవిధంగా బీమా సౌకర్యాలు ప్రభుత్వ ప రంగా కల్పించాలని సూచించారు. ఈ మెటీరి యల్ కాంపోనెంట్ పనులు అత్యంత నా ణ్యత ప్రమాణాలతో పారదర్శకంగా పండగ వాతావరణంలో ప్రారం భిస్తూ నిర్దేశిత గడువు నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. లైన్ డిపా ర్ట్మెంట్ అధికారులు సమన్వయంతో జవాబు దారితనంతో నిర్మాణ పనులు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. గ్రౌండింగ్ చేసి పనుల ప్రారంభించిన ప్రదేశా లలో పని యొక్క పూర్తి వివరాలు గణాంకాలతో సహా ప్రజలకు పూర్తిగా అర్థమయ్యే విధంగా అవగాహన కొరకు 2024-25 సిటిజన్ బోర్డులను ప్రదర్శింపచే యాలన్నారు. వీటిలో ప్రధానంగా సిసి రోడ్లు బిటి రోడ్లు, సీసీ డ్రైనేజ్ ఉద్యాన మొక్కల పెంప కం ఫారం పాంట్స్, పశువుల గోకు లాలు, ట్రెంచ్ పనులు రూట్ టాప్ వర్షపు నీరును భూమి లో ఇంకింపజేసే ఇంకుడు గుంటలు ఏర్పాటు వంటి పనులను చేపట్టాలని సూచించారు. జిల్లాకు సంబంధించి ఇప్పటివరకు 404 పనులను వెబ్సైట్లో అప్లోడ్ చేయడం జరి గిందని 235 పను లకు పరిపాలన సాంకేతిక ఆమోదాలు మంజూరు ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు ప్రధానంగా సిసి రోడ్లు బిటి రోడ్లు మంజూరు చేయడం జరిగిందని సీసీ డ్రైన్లు రెండు గోకులాలు 55 మంజూరు చేసినట్లు తెలిపా రు. ఈ పనుల న్నింటినీ నిర్దేశిత 2025 సంక్రాంతి నాటికి పూర్తి చేయడం జరుగు తుందన్నారు. జిల్లాలో సిమెంట్ సరఫరాలో చిన్న చిన్న ఇబ్బందులు ఉన్నా యని, అదేవిధంగా పూర్తి స్థాయిలో ఇసుక సరఫరా కొరకు ఒక నెల కాలవ్యవ ధి పడుతుందని ఆయన స్పష్టం చేశారు. పనుల నిర్వహణ కొరకు పటిష్టం గా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించడం జరిగిందని ఆయన స్ప ష్టం చేశారు. జాతిపిత మహాత్మా గాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్య స్థాప న దిశగా ఈ నిర్మాణ పనులపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని ఆయన స్పష్టం చేశారు. మెటీరియల్ నిర్మాణ పోర్టల్ ద్వారా సమ కూర్చుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి ఎస్ మధుసూదన్ డిపిఓ శాంతి లక్ష్మి ఆర్డబ్ల్యూ ఎస్ ఎస్. ఈ సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి పంచాయతీ రాజ్ ఎస్ఈ పి రామకృ ష్ణారెడ్డి నరేగా ఏపీడీలు తదితరులు పాల్గొన్నారు.

## జి.డి.పి. రూపకల్పన, అమలు పారదర్శకంగా చేపట్టాలి

### శంఖవరం ఎంపీడీవో ఎస్.ఎస్.శర్మ... ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు శిక్షణ





**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ పరిధిలోని అన్ని పంచాయతీలు ఏటేటేటా చేపట్టే గ్రామ పంచాయతీల అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికల (గ్రామ పంచాయతీ డెవలప్ మెంట్ ప్లాన్ - జిపిడిపి) పనుల రూపకల్పన, అమలును పారదర్శకంగా చేపట్టాలని శంఖవరం మండల ప్రజా పరిషత్తు అభివృద్ధి అధికారి ఎస్.ఎస్.శర్మ పిలుపును ఇచ్చారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లోని మండల కేంద్రం శంఖవరం మండల ప్రజా పరిషత్తు కార్యా లయ సమావేశ మందిరంలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ పథకం నేతృత్వంలో పంచాయతీలను, సచివాలయాలను బలోపేతం చేసేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు సోమ, మంగళవారాల్లో రెండు రోజుల పాటు ఉదయం, మధ్యాహ్నం రెండు పూటలా నిర్వహించే తాజా శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ఉదయం ప్రారంభించారు. ఎంపీడీవో ఎస్.ఎస్.శర్మ అధ్యక్షతన ప్రారంభమైన తొలి రోజు శిక్షణలో తొలుత భారత జాతిపిత మహాత్మా గాంధీజీ, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ భీమారావ్ రామ్ జీ చిత్రపటాలను పూల మాలలతో అలంకరించి సభికులు అందరూ ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఉదయం కాలపు విభాగం దృశ్యం, శ్రవణ ప్రసార మాధ్యమ శిక్షణ ప్రారంభం అయ్యింది. ఈ సందర్భంగా తొలుత శర్మ ప్రసంగించారు. 2024-2025 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికలను ప్రణాళికాబద్ధమైన కార్యాచరణతో చేపట్టడంతోనే గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన వివరించారు. పంచాయతీల పరిధిలో వివిధ పరిశ్రమలు, కుటీర పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించిన ప్రజలు, సంస్థల అర్జీలు పంచాయతీలకు అందిన వెంటనే ఆలస్యం చేయకుండా ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉన్న ప్రతిపాదనలకు సకాలంలో తీర్మానం చేసి ప్రాథమిక అనుమతులను మంజూరు చేయాలని ఎంపీడీవో సూచించారు. అలా తీర్మానించి అనుమతించకుండా అదే పనిగా కాల హరణం చేస్తూంటే మాత్రం పంచాయతీలకు బదులుగా సింగిల్ విండో విధానంలో జిల్లా కలెక్టర్ సత్వరం అనుమతులు ఇస్తారని ఆయన వివరించారు. శిక్షకులు ఈవోపీఆర్డీ జయంతి వెంకట శివరామకృష్ణ, అన్నవరం గ్రేడ్ 1 కార్యదర్శి వాడ్రేవు చక్రవర్తి, అన్నవరం సచివాలయం 2 కార్యదర్శి వెదురుపాక సత్యనారాయణ వేర్వేరుగా శిక్షణనిస్తూ పలు శిక్షణాంశాలను సోదాహరణంగా వివరించారు. గ్రామ పంచాయతీలకు వస్తున్న నిధులు, గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను కలుపుకొని చేపట్టాల్సిన పనులను రూపొందించు కోవాలని, జిపిడిపి (గ్రామ పంచాయతీ డెవలప్ మెంట్ ప్లాన్)లో ప్రజా ప్రతినిధులుగా సర్పంచులు, ఉప సర్పంచు లతోబాటు వార్డు సభ్యులు అందరూ కూడా సమిష్టిగా భాగస్వాములు కావాల్సిన ప్రాముఖ్యత, ఆవశ్యకతను వివరించారు. గ్రామాల్లో కొత్తగా లే అవుట్ల ఏర్పాటుకు అమల్లో ఉన్న నిబంధనలు, పరిపాలనకు సంబంధించిన ప్రధాన ఆరు అంశాలతో మిగతా పలు అంశాలను కూడా వివరించారు. సర్పంచులు, కార్యదర్శులకు వారి విధులు, బాధ్యతలు, అభివృద్ధిలో వారి పాత్ర, పొదుపు సంఘాల సభ్యులు, ప్రజల భాగస్వామ్యం, పంచాయతీ సమావేశాలు, తీర్మానాలు గురించి, ఇక రెండో రోజు మంగళవారం పారిశుద్ధ్యం నిర్వహణ, ఘన వ్యర్థాల నిర్వహణ, చెత్త నుంచి సంపద తయారీ, వర్మీ కంపోస్టు తయారీ, మార్కెటింగ్, క్షేత్ర స్థాయి పర్యటన, సమీపంలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల వంటి పలు వివిధ అంశాలపై వివరించారు.

## నేడు రామ్మోహన్ రావు 13వ వర్థంతి సందర్భంగా ఉచిత మెగా వైద్యశిబిరం

### నిపుణులైన వైద్యులచే ఉచిత పరీక్షలు,మందులు



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: నేడు జననేత స్వర్గీయ జక్కంపూడి రామ్మోహన్ రావు 13వ వర్ధంతిని పుర స్కరించు కొని రాజానగరం మండలం పుణ్యక్షేత్రంలో జక్కంపూడి రామ్మోహన్ రావు ఫౌండేషన్ పేరెంట నిర్వహిస్తున్న మెగా ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులు రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా ఒక ప్రకటన విడుదల చేశారు. మంగళవారం రాజా విడుదల చేసిన ప్రకటనలు తన తండ్రి జక్కంపూడి రామ్మోహన్ రావు వర్ధంతిని పురస్కరించుకొని జక్కంపూడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రజల ఆరోగ్య శ్రేయస్సే లక్ష్యంగా వివిధ విభాగాల్లో నిపుణులైన 14 మంది వైద్యులచే మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. పుణ్యక్షేత్రంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉన్న ప్రాంగణంలో నిపుణులైన వైద్యులచే ఉచిత పరీక్షలతో పాటు ఉచితంగా మందులు అందజేయబడతాయన్నారు. ఈ మెగా ఉచిత వైద్య శిబిరాన్ని రాజానగరం నియోజకవర్గ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## శ్రీ రాజరాజేశ్వరి ఆలయం వద్ద "అగ్నిగుండం"లో కదం తొక్కిన భవాని భక్తులు



కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్: కోరుకొండ శ్రీ రాజ రాజేశ్వరి ఆలయం వద్ద సాంబశివ భవానీల బృందం మరియు ఆలయకమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన భవానీల పడిపూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. సోమవారం రాత్రి శ్రీ రాజరాజేశ్వరి ఆలయకమిటీ ఆధ్వర్యంలో మాగంటి సాంబశివ, యేరుకొండ రాంబాబు, కల్లేపల్లి వీరబాబు భవానీలో సారథ్యంలో నిర్వహించిన భవానీల పడిపూజకు పలు గ్రామాల నుంచి భవానీ భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి, పూజా కార్యక్రమాలతో అమ్మవారి నామస్మరణలతో ఆ ప్రాంగణమంతా దద్దరిల్లింది. అనంతరం కడియం వాస్తవ్యులు వీరవల్లి ఆనంద్ బాబు, అసిరెడ్డి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన "అగ్నిగుండాన్ని" తిలకించడానికి భవాని భక్తులతో పాటు మహిళలు పెద్ద ఎత్తున విచ్చేశారు. శ్రీ రాజరాజేశ్వరి ఆలయకమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అగ్నిగుండాన్ని భక్తులు పెద్ద ఎత్తున అతి దగ్గరగా కనులారా తిలకించి పులకించారు. ఈ కార్యక్రమానికి దుర్గమ్మ వేషధారణలో ఎర్రటి అగ్నిగుండాన్ని తొక్కుతుండగా కనులారా తిలకించిన భక్తుల తనువులు భక్తి పరవశంతో పులకించి అమ్మ నామస్మరణలు పెద్ద ఎత్తున చేశారు. అనంతరం భవాని భక్తులు కూడా చిన్న, పెద్ద, వృద్ధులు, మహిళలు అన్న తారతమ్యం లేకుండా అమ్మవారిపై భారం వేసి అత్యంత భక్తి శ్రద్ధలతో అగ్ని గుండాన్ని తొక్కి మధురానుభూతి చెందుతూ భక్తి భావాన్ని చాటుకున్నారు. మొట్టమొదటిసారిగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించిన భవానీలు పడిపూజ, అగ్నిగుండం ఏర్పాటు చేసినందుకు యావన్మంది భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఆలయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడి ప్రసాదాన్ని స్వీకరించి మహాచండి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో భవానీలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## చిరుతపుడి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్:** అంబాజీపేట మండలంలోని చిరుతపుడి గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కోట బేబీ రాణి అధ్యక్షతన వ్యవసాయ శాఖ అధికారులు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ ఎస్జీవి రామ్మోహన రావు పాల్గొని మాట్లాడుతూ రైతులందరూ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని, దానివలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, మండల వ్యవసాయ శాఖ అధికారి విజయకుమార్, ఏఈఓ దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం పట్టణంలో అక్టోబర్ 9 వ తేదీ బుధవారం ఉదయం 08.30గంటలకు నుండి మధ్యాహ్నం 13.00 గంటలకు వరకు రామచంద్రపురం మండలంలో 33/11 కేవీ శీలం వారి సావరం సబ్ స్టేషన్ లో 11కేవీ శీలం వారి సావరం ఫీడర్,11కేవీ ఏఎస్ఆర్ ఫీడర్ 11కేవీ ముచ్చిమిల్లి ఫీడర్ అత్యవసర మరమ్మత్తుల నిమిత్తం శీలం వారి సావరం, వైఎస్ఆర్ నగర్, రాజబాబునగర్, గణేష్‌నగర్, రాజగోపాల్ సెంటర్, ద్రాక్షారం రోడ్డు, ఆర్థోస్ ఫ్యాక్టరీ, బీర్ ఫ్యాక్టరీ వెల వాటర్ వర్క్స్, సాయి నగర్, శాంతినగర్, డిఎస్పీ ఆఫీస్, ఫైర్ స్టేషన్, బ్రాడీపేట, శ్రీ రామ పేట, రిలయన్స్, పెట్రోల్ బంక్ గంగు మల్ల వారి వీధి,వాడపల్లి వారి వీధి, పెట్రోల్ బంక్ బ్యాక్ సైడ్ రామచంద్రపురం డివిజన్ ఎగ్జిక్యూటిఇంజనీర్ కె.రత్నాలరావు తెలిపి న.ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడినని, రామచంద్రపురం డివిజన్, వినియోగ దారులు సహకరించాలని ఆయన కోరారు.

## వీరేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే వేగుళ్ళ



**రాయవరం మండలం, విశ్వం వాయిస్ న్యూస్ :** మాచవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి వారి దేవస్థానం ను సోమవారం శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు సందర్శించారు. దసరా నవరాత్ర మహోత్సవాలలో భాగంలో వీరేశ్వరస్వామి వారి ఆలయంలో నిర్వహించిన శత చండీ సహిత శ్రీ పంచాయతన యాగంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పండితులు వేగుళ్ళకు ఆశీర్వచనం చేసి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. తొలుత ఎమ్మెల్యే వేగుళ్ళకు ఆలయ కమీటీ వారు ఘన స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో సబ్బెళ్ళ వెంకన్నబాబు,కర్రి వెంకట రామ కృష్ణా రెడ్డి,మేడపాటి రవీంద్రరెడ్డి,దాసరి శ్రీను, కొవ్వూరి ఆదిరెడ్డి, రిమ్మలపూడి



సత్యనాయణ, మండా రామచంద్రారెడ్డి, కాదా ఏడుకొండలు, రొంగల శ్రీనివాసు, త్రిపర్తి శ్రీరమేష్, గొల్తి ఆంజనేయులు, బత్తుల రామకృష్ణ,గండి చంద్రశేఖర్,కోడి చిన అప్పారావు,తదితర్లు పాల్గొన్నారు.

## భవాని సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బిక్ష కార్యక్రమానికి పాల్గొన్న మంత్రి సుభాష్



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్:** మాచవరం శివారు పెట్రోల్ బంకు పక్కన అంబాజీపేట భవాని సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భిక్ష కార్యక్రమానికి మంగళవారం మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొన్నారు. గత ఐదు రోజులుగా దీక్షాదారులైన భవానీలు స్వాములకు సేవా సమితి ఆధ్వర్యంలో భిక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సందర్భంగా సమితి సభ్యులను మంత్రి వాసంశెట్టి సుభాష్ అభినందించారు. అంతకుముందు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భవానీలు స్వాములతో కలిసి బిక్ష కార్యక్రమాన్ని స్వీకరించారు.

## బిజెపిపై ప్రజలకు ఏమాత్రం ఆదరణ తగ్గలేదు

- రాష్ట్ర బిజేపి నాయకులు క్షత్రియ బాలసుబ్రహ్మణ్య సింగ్
- బిజెపి శ్రేణులతో కలిపి టపాసులు పేల్చి మిఠాయిలు పంచి విజయోత్సవాలు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** దేశంలో మోడీ పరిపాలనలో సాధిస్తున్నటువంటి అభివృద్ధి చూసి ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాలలో ప్రజలు భారతీయ జనతా పార్టీకి పట్టం కడుతున్నారు అని భారతీయ జనతా పార్టీ బిజెపి రాష్ట్ర నాయకులు క్షత్రియ బాలసుబ్రమణ్యం సింగ్ పేర్కొన్నారు. బాలసుబ్రమణ్యం సింగ్ మాట్లాడుతూ ఈ ఫలితాలకు నిదర్శనంగా మొన్న జరిగిన హర్యానా,జమ్మూకాశ్మీర్ ఎన్నికల



లో సాధించిన ఫలితాల్లో ఫలితాలను గీటు రాయని హర్యానాలో మూడోసారి విజయం సాధించి హ్యాట్రిక్ నమోదు చేయగా జమ్మూ కాశ్మీర్లో 30 సీట్లు సాధించి భారతీయ జనతా పార్టీపై ప్రజలకు ఏమాత్రం ఆదరణ తగ్గలేదని రాబోయే రోజుల్లో జరిగే రాష్ట్రాల ఎన్నికల్లో విజయదుందువి మోగిస్తామని భారతీయ జనతా పార్టీ బిజెపి రాష్ట్ర నాయకులు క్షత్రియ బాలసుబ్రమణ్యం సింగ్ తెలియజేశారు. ఫలితాలను వేలు వడన సంధర్భంగా స్థానిక కోటగుమ్మం సెంటర్ వద్ద బిజెపి శ్రేణులతో కలిపి టపాసులు పేల్చి లడ్డూలు పంచి విజయోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లలిత్ కుమార్ జైన్, ఈయ్యపు మురళి,



ఎన్ఎస్ఎస్ చంద్రశేఖర్, హీరాచంద్ జైన్, చింతపల్లి సతీష్, పిల్లాడి రుద్రయ్య, కారుమూరి సురేష్, గునిశెట్టి కిరణ్, కొల్లాపూర్ శ్రీను,సంజయ్ రాజ్, పురోహిత్ అమిత్ జైన్,పెద్ద ఎత్తున స్థానికులు పాల్గొన్నారు.

## నైపుణ్యాలే లక్ష్యంగా 10వ తరగతి పిల్లలకు ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం


**జి సి డి ఒ. ఎమ్ ఏ కె భీమారావు**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** వృత్తి విద్య అభ్యసించడం ద్వారా భవిష్యత్తు కెరీర్ లో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలు పెంపొందించుకోవచ్చు అని జిల్లా గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ అధికారి ఎంఎ కె భీమారావు అన్నారు. ఇంటర్న్ షిప్ ప్రోగ్రాం లో భాగంగా సమగ్ర శిక్ష స్టేట్ డైరెక్టర్ బి శ్రీనివాసరావు (ఐ ఎ ఎస్) ఆదేశాల మేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.ఎం. గవర్నమెంట్ హై స్కూల్ అనాతవరం విద్యార్థుల ఇంటర్న్షిప్ ప్రోగ్రాం ను పర్యవేక్షించారు. పిల్లలతో మాట్లాడుతూ ఎలక్ట్రానిక్స్ అండ్ హార్డ్వేర్ కోర్స్ యొక్క ఉద్యోగ అవకాశాలను మరియు వృత్తివిద్య యొక్క అవసరతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐసెక్ట్ కోఆర్డినేటర్ అయినటువంటి ఎం భుజంగ రావు మరియు ఒకేషనల్ ట్రైనర్ ఎం ప్రవీణ్ పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా అమ్మవారి పడిపూజ

**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలం టేకులబోరు








గ్రామంలో అమ్మవారి శరన్నవ రాత్రుల సందర్భంగా నిలబెట్టిన అమ్మవారి ఆలయం వద్ద సోమవారం రాత్రి అమ్మవారి పడిపూజ అంగరంగ వైభవంగా జరిగినది. ఈ పూజలో కూనవరం శ్రీ విజయ దుర్గ మాత ఆలయం భజన బృందం చే భజన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భవానీలు గ్రామస్తులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చెయ్యొద్దు

**జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యానికి, నిర్లక్ష్యానికి తావివ్వరాదని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి భవన్ నందు నిర్వహించిన జిల్లాస్థాయి ప్రజా ఫిర్యాదుల పరి ష్కార వేదిక (మీకోసం) కార్యక్రమంలో సుమారుగా అర్జీదారుల నుండి 155 అర్జీలను ఈ సంద ర్భంగా జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు ఐసిడి ఎస్ పిడి ఎం ఝాన్సీరాణి, ఎస్‌డిసి మధుసూదనరావులు స్వికరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో ఏటువంటి జాప్యా లకు, నిర్లక్ష్యానికి తావు ఇవ్వరాదని స్పష్టం చేశా రు. ప్రజా ఫిర్యాదుల పరి ష్కార వేదిక నిర్వహణ తీరు పట్ల అర్జీదారులలో విశ్వసనీయతను పెంపొందించే దిశగా అధికార యంత్రాంగం అంకితభా వం జవాబుదారితనంతో పనిచేయాల్సి ఉందన్నారు. అర్జీలను అత్యంత నాణ్యతతో త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశిం చారు. అర్జీలను ఆయా శాఖల అధికారులకు అక్కడికక్కడే అందించి వాటిపై త్వరితగతిన సమగ్రమైన, సంతృప్తి కరమైన పరిష్కారాలు చూపాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, సామాజిక భద్రత ఫించను, బియ్యం కార్డులు మంజూరు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూ సమస్యలు ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, వైద్య ఆరో గ్యం, ఆరోగ్య శ్రీ సేవలు, ఉద్యోగ ఉపాధి కల్పన అవకాశాలు వంటి సమ స్యల పై అర్జీలు అందాయన్నారు ప్రజాఫిర్యా దుల పరిష్కార వేదికలో అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, గడువులపు పరిష్కరించాలన్నారు పరిష్కరించిన అర్జీల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు ఏ స్థాయిలో ఫిర్యాదులను ఆ స్థాయిలోనే పూర్తిగా విచారించి సంతృప్తికర స్థాయిలో పరిష్కార మార్గాలు చూపాల్సి ఉందని ఆమె స్పష్టం చేశారు. అర్జీల పరిష్కారంలో జాప్యం లేకుండా క్షేత్ర స్థాయి అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుంద న్నారు. అర్జీల పరిష్కారం లో జరుగుతున్న జాప్యం పై ఉన్నత స్థాయి అధికా రులు జిల్లాల వారీగా సమీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు అదే విధంగా ముఖ్య మంత్రి మంత్రుల కార్యాలయాలు నుంచి, వచ్చే అర్జీలు పరిష్కార విషయంలో మరింత అప్రమత్తతతో వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఓ వెంకటేశ్వర్లు డిసిహెచ్ ఎస్ కార్తిక్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, జిల్లా వైద్య శాఖ అధికారి ఎం దుర్గారావు దొర, డీఎస్ఓ ఉద య భాస్కర్, ఆర్డబ్ల్యూ ఎస్,ఎస్ఇ సిహెచ్ ఎన్వి కృష్ణారెడ్డి, డిఐపిఆర్ఓ, కె లక్ష్మీ నారాయణ వివిధ శాఖలకు చెందిన స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 42 అర్జీలు




- అర్జీలు స్వీకరించి పరిష్కారం చేయాలని ఆదేశించిన
- ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు.
- ఎంపిడిఓ కృష్ణ మెహన్


**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం అమలాపురం శాసన సభ్యులు అయితాబత్తుల ఆనందరావు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు 42 అర్జీలు ఎమ్మెల్యే కు అందించారు. శాసన సభ్యులు అర్జీలు స్వీకరించి ఆ అర్జీలు సకాలంలో అర్జీ దారు తృప్తి చెందే విధంగా పరిష్కారం చేసి నివేదిక ఇవ్వాలని సంబధిత మండల స్థాయి అధికారులు ను ఆనందరావు ఆదేశించడం జరిగిందని ఎంపీడీఓ తెలిపారు. రెవిన్యూ 12, పంచాయతీ రాజ్ 10 ఇలా మొత్తం 42 అర్జీలు నమోదు చేసి సంబధిత శాఖల అధికారులు కు పరిష్కారం నిమిత్తం ఇవ్వడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఇల్ల శేష గిరి రావు, జెడ్పీటీసీ కొనుకు గౌతమి , మెట్ల



రమణ బాబు , దెందుకూరి సత్తిబాబు రాజు, ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, తహసీల్దార్ ఎస్ వి ఎస్ నరసింహ, మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యదర్శులు, ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది, విఆర్వోలు అర్జీదారులు పాల్గొన్నారు.

## అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వెంటపల్లి భీమశంకరం ఎన్నిక

**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** అక్టోబర్ 3న రంపచోడవరంలో జరిగిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వెంటపల్లి భీమశంకరం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వర రావు, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బత్తుల సిద్దు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో భీమశంకరం అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కార్యదర్శిగా,రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పని చేశారు. ఇప్పుడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గత 50 సంవత్సరాలుగా పీడిత ప్రజల పక్షాన జరుగుతున్న పోరాటాలు ఉద్యమాలకు అరుణోదయ అండగా నిలబడి కళారూపాలతో, పాటలతో చైతన్యం చేస్తుందని. కళ, కళ కోసం కాదని ప్రజల కోసం అంటూ ముందుకు సాగుతుందని వారన్నారు. నేడు సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ, భూస్వామ్య విష సంస్కృతి ప్రజా కళాలని, ప్రజా సంస్కృతిని, ప్రజా సాహిత్యాన్ని ధ్వంసం



చేస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రచయితలపై,కవులపై, కళాకారులపై నిర్బంధాన్ని హింసను ప్రయోగిస్తున్నారని విమర్శించారు. దోపిడీ వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగే ప్రజా పోరాటాల్లో అరుణోదయ సంస్థకు కళాకారులకు విలువైన పాత్ర పోషించవలసిన అవసరం ఉందని అన్నారు. పీడిత ప్రజల గొంతుకుగా అరుణోదయను మరింతగా ప్రజానీకంలోకి తీసుకెళ్లాలని వారు తెలిపారు.

## సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా విజ్ఞాపనల పట్ల సానుకూలంగా స్పందించి అర్జీదారుల సంతృప్తి లక్ష్యంగా సమగ్రమైన పరిష్కార మార్గాలు పూర్తిస్థాయిలో చూపాలని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాల యంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో సుమారుగా 119 అర్జీలను స్వీకరించారు జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి కతీబ్ కౌశర్ భానో తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజా సమస్యలను సావధానంగా విని సానుకూలంగా స్పందించి వినతులను రాతపూర్వకంగా జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందిన సమస్యలపై పూర్తిస్థాయి విచారణ చేసి పరిష్కరిస్తామనే భరోసా నిచ్చారు. ప్రజా సమస్యలు పరిష్కారం కోరుతూ ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి రావలసిన అవసరం లేకుండా మండల స్థాయిలో అర్జీదారుల సౌల భ్యం కొరకు మండల కేంద్రా లలో ప్రజా సమస్యల పరిష్కార



వేదిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వస్తున్న అర్జీలను ఎలాంటి ఆలస్యం లేకుండా త్వరితగ తిన పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. అర్జీలను నాణ్యతతో పరిష్కరించడంపై అధికారు లు ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతిరోజు అర్జీల పరిష్కా రానికి సమయం కేటాయించాలన్నారు. అర్జీలను ఎలాంటి పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు స్వీకరించిన అర్జీలు పరి ష్కారం కొరకు క్షేత్రస్థాయి అధికారికి పంపుచూ వివరాలతో అర్జిదారునికి అధికారిక రశీదు పత్రం ఇస్తారన్నారు. అర్జీదారుడు అర్జీ ఇచ్చిన తరువాత అర్జీని యధాతధంగా స్కాన్ చేసి ఆన్లైన్ ద్వారా పరిష్కరించవలసిన అధికారికి పంపడం జరుగుతుందన్నారు. ప్రతి సమస్య నిర్దిష్ట కాల పరిమితి, గడువులో పరిష్కరించబడుతుందన్నారు. సిటిజన్ ఆన్‌లైన్ లో మీకోసం పోర్టల్ ద్వారా లాగిన్ చేసుకొని తనే స్వయంగా తమ సమస్యను అధికారికి పంపవచ్చునన్నారు. మండలాలలో నెలకొన్న ప్రత్యేక సమస్యలు పరిష్కరించే దిశగా మండల కేంద్రాలలో డివిజన్ అధికారులతో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ( మీకోసం) కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని తెలిపారు మండల స్థాయిలో గుర్తించిన మేజర్, మైనర్ పనులను చేపట్టేందుకు చర్యలు గైకొంటున్నామని ప్రధానంగా రోడ్లు మరమ్మతులకు రెండు కోట్ల రూపాయలు మంజూరయ్యాయని పనులు కూడా త్వరలో ప్రారంభించ డం జరుగుతుందన్నారు. అదేవిధంగా సామాజిక భద్రత పింఛన్లు మంజూరుకు చర్య లు తీసుకోవడం జరుగుతుం దని త్రాగునీటి సమస్యలు పరిష్కారంతోపాటు డంపింగ్ యార్డ్ సమస్యలపై దృష్టి సారించడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్ర పురం డివిజన్ ఆర్డీవో కతీబ్ కౌశర్ భానో డివిజన్ స్థాయి అధికారులు ఎంపీడీవో నారాయణమూర్తి, తాసిల్దార్ తేజేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

# కుళ్ళిన కోళ్ళ వ్యర్థాల రవాణాదార్ల అరెస్టు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కోళ్ళ మాంసం అమ్మగా మిగిలిన వ్యర్థాలను చేపల చెరువుల్లో మేతగా వేయడానికి రెండు వాహనాల్లో తరలిస్తూ ఉన్నారన్న ముందస్తు సమాచారం మేరకు అన్నవరం పోలీసులు కాపు కాసి వాహనాలను పట్టుకుని, వ్యర్థాలను నాశనం చేసారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం ఈ ఘటన చోటు చేసుకుంది. కోళ్ళ మాంసం విక్రయ దుకాణాల నుంచి సేకరించిన కుళ్ళిన కోడి మాంసం వ్యర్థాలను చేపల చెరువుల్లో మేతగా వేసే నిమిత్తం విశాఖపట్నం వైపు నుండి రాజమహేంద్రవరం వైపునకు అన్నవరం మీదుగా తరలిస్తూ ఉన్నారు. ఈ విషయమై అన్నవరం పోలీస్ ఎస్సై హరిబాబుకి ముందస్తు సమాచారం అందింది. దీంతో ఆయన తన సిబ్బందితో కలిసి అన్నవరం బైపాస్ జాతీయ రహదారిలోని శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామి నమూనా దేవాలయం సమీపంలో రెండు వాహనాలను అదుపు లోకి తీసుకున్నారు. కుళ్ళిన కోళ్ళు వ్యర్థాలను రవాణా చేస్తున్న నేరం కింద ఆ రెండు వాహనాల్లోని ముగ్గురు వ్యక్తుల మీద పోలీసు కేసు నమోదు చేసారు. ఆ రెండు వాహనాలను అదుపు లోనికి తీసుకున్నారు. కోళ్ళ కుళ్ళిన వ్యర్థాలను ఓ నిర్జన ప్రదేశంలో గొయ్యి తవ్వి పూడ్చి పెట్టారు. ఈ విధంగా కోళ్ళ వ్యర్థాలను ఎవరు తరలించినా వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ప్రకటించిన అన్నవరం ఎస్సై హరిబాబు ఆ నిందితులు, వాహనాల వివరాలను మాత్రం బహిర్గతం చేయకుండా గోప్యంగా ఉంచారు.

## వరద బాధితుల సహాయార్థం
## దాతల నుంచి వచ్చిన సయాన్ని హారతి కర్పూరం చేశారు: కన్నబాబు



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** విజయవాడ వరదలతో కూటమి ప్రభుత్వం అసలు స్వరూపం బయటపడిందని, సకాలంలో వరద సహాయక చర్యలు అందించడంలో చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, దాతల నుంచి వచ్చిన సహాయాన్ని హారతి కర్పూరం చేశారని వైసీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు ఆరోపించారు. మంగళవారం వైద్యనగర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వరదలను చంద్రబాబు పండుగ చేసుకున్నారు. సంక్షోభం నుండి సంపద సృష్టించినట్లు ఉంది. సకాలంలో వరద సహాయక చర్యలు అందించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందడమే కాక కూటమి అసలు స్వరూపం ఏమిటో బయటపడిందన్నారు. ప్రజలు ఏమనుకుంటారో అని సిగ్గులేకుండా ప్రభుత్వం ఉందని.. వినాయక చవితి, దసరా చందాలు వసూలు చేసినట్లు చంద్రబాబు వరదలకు సహాయం వసూలు చేశారని విమర్శించారు. రూ.368 కోట్లతో ఎంత మందికి భోజనాలు పెట్టారని ప్రశ్నించారు. కృష్ణా, గోదావరి వరదలకే చంద్రబాబు హడావిడి చేశారని ఎద్దేవా చేశారు, కొవ్వొత్తులకు, అగ్గిపెట్టెలకు రూ.28 కోట్లు ఖర్చు చేశారా?. డ్రోన్లకు రూ.2కోట్లు ఖర్చు చేశారా అంటూ ప్రశ్నించారు. చంద్రబాబు సర్కార్‌కి వరదొచ్చినా.. కరువొచ్చినా పండుగే అని దుయ్యబట్టారు. కూటమి నేతలు ఇది మంచి ప్రభుత్వం అని చెబుతున్నారని వరద లెక్కలకు తేడా చూడమని ప్రజలను కోరుతున్నామన్నారు. నష్టపోయిన లక్షలాది ఎకరాల్లో పంటలకు ఎన్యూమరేషన్ జరగలేదు. సహృదయంతో ఎన్నో సంస్థలు.. స్వచ్ఛంద సంస్థలు వరద బాధితులకు సాయం చేశాయని, వైఎస్సార్సీపీ కూడా ముందుకు వచ్చి వరద సాయం అందించిందని పేర్కొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ తీర్పును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం..

- వర్గీకరణ ముసుగులో ఎస్సీల ఐక్యతను దెబ్బ తీస్తున్న విధానంపై పోరాటానికి సిద్ధం
- రాక్స్ ఫైట్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ వెల్లడి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఎస్సీ వర్గీకరణ ముసుగులో దేశవ్యాప్తంగా ఎస్సీల ఐక్యతను దెబ్బతీస్తున్న విధానంపై పోరాటానికి సిద్ధమవుతున్నామని రోర్ అగైనెస్ట్ కేటగిరైజేషన్ కాన్సిరసీ ఆఫ్ ఎస్సీస్ (రాక్స్) జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ వెల్లడించారు. ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన వర్గీకరణ తీర్పును తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్టు తెలిపారు. ది రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజా స్వామ్యయుతంగా ఈ పోరాటం సాగుతుందని స్పష్టం చేసారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు సభలు, సమావేశాల ద్వారా ప్రయత్నిస్తున్నామని త్వరలో పాదయాత్రలు కూడా చేస్తామని తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వెనక్కి తీసుకునే వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా యుద్ధం చేసే సమయం ఆసన్నమైందని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మద్దతు కూడగట్టడానికి ప్రయత్నిస్తున్నామని వివరించారు. 2011 లో పంజాబ్‌లో దాఖలైన ఒక కేసులో ఈ విధంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసే విధానం కుట్రపూరితంగా ఉందని, రాష్ట్రంలో మాదిగలపై ప్రేమ ఉంటే వారికి ప్రత్యేకంగా రిజర్వేషన్లు ఇచ్చుకోవడం, పథకాలు అమలు చేయడం చేసుకోవాలే కానీ దళితుల ఐక్యతను దెబ్బతీసేలా వ్యవహరించడం సరికాదన్నారు. ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ తీర్పు వచ్చేలా చేస్తే ఇక్కడ నారా చంద్రబాబు నాయుడు ఆయనకు ప్రోత్సాహం అందించారని ఆరోపించారు. త్వరలోనే దీనిపై సుప్రీం కోర్టులో కేంద్ర ప్రభుత్వం ద్వారా క్యూరెటివ్ పిటిషన్ వేసేలా వత్తిడి తేవడానికి ప్రయత్నిస్తున్నామన్నారు. ఈ తీర్పును బట్టి ఎస్సీలను ఇంకా అంటరానితనంతోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చూస్తున్నట్టుగా అర్థమవుతోందని విమర్శించారు. ఎస్సీలు, బీసీలు ఒక్కటి కాదని వారికి ఎస్సీలకు ఉద్యోగం, విద్య ద్వారానే ముందుకు వెళ్లేందుకు అవకాశం ఉందన్నారు. నాయకుడు ఒక్కడిగా ఉంటేనే ఉద్యమం విజయవంతం అవుతుందని, నిర్ణయాలు తీసుకునేటప్పుడు అందర్నీ కలుపుకుని ముందుకు వెళతామని పేర్కొన్నారు. ఎస్సీలకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలు చేయకుండా ఉన్న ఖాళీల్లో 15 శాతం ఇస్తామని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. సుప్రీంకోర్టు తీర్పును అధ్యయనం చేసి అర్థం చేసుకునే తాము ఉద్యమానికి సిద్ధపడ్డామన్నారు. సమావేశంలో నాయకులు బి.నారాయుడు, కుమార్, విప్పర్తి ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్.పీ గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా ఈకేవైసీ, సేఫ్టీ చెకింగ్ చేయించుకోవాలి



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలో ఈరోజు కొండ్రాజుపేట, శబరి కొత్తగూడెం గ్రామాలలో హెచ్ పి గ్యాస్ వినియోగదారుల కు ఈ కేవైసీ చేయడం జరిగింది. తప్పనిసరిగా ప్రతి ఒక్క హెచ్.పీ గ్యాస్ వినియోగదారులు ఆన్లైన్ ఈకేవైసీ, సేఫ్టీ చెకింగ్ చేయించుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈకేవైసీ లేనియెడల హెచ్పీ గ్యాస్ సబ్సిడీ బ్యాంకు ఖాతాల్లో జమ అవ్వదని తెలియజేశారు ఈ కార్యక్రమంలోకూనవరం హెచ్పి గ్యాస్ డిపో నిర్వాహకులు ఎండి సాదత్,



గడ్డిపాటి ప్రసాద్,మారేడుమిల్లి హెచ్.పీ గ్యాస్ మేనేజర్ వేములపల్లి సాయి పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలి

- జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా



**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో(పీజీ ఆర్ఎస్) అందిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కారించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా.. ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్.భావనా, డీఆర్వో డా.డి.తిప్పేనాయక్‌బీ సీపీవో పీ.త్రినాథ్, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, డీపీఎం ఎస్డీసీ లావణ్యలతో కలిసి హాజరై, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం-383 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో వివిధ శాఖలకు అందిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఎప్పటికప్పుడు పరిష్కరించిన అర్జీల వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని జేసీ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## వంగలపూడిల పిహెచ్‌సిలో ఉచిత వైద్య శిబిరం

**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం వంగలపూడి గ్రామంలో ప్రభుత్వ వైద్యాధికారి ఎన్ రాజు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యం అందరికీ అందుబాటులో ఉండాలని మండలంలోని గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజల్ని చైతన్యవంతుల్ని చేస్తున్నారు. ఆరోగ్యం ప్రజల ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకోవాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వైద్యాధికారి తెలియజేశారు. వచ్చిన రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి ఎన్. రాజు, ఎం ఎల్ హెచ్ పి చక్రం, ఏఎన్ఎం స్వప్న ,ఆశాలు లక్ష్మీ, జ్యోతి, లక్ష్మీ కుమారి పాల్గొన్నారు.

# సామాన్యుడికి దడ పుట్టిస్తున్న కూరగాయల ధరలు..

- ఏకంగా రూ.100కు చేరువలో..!!



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్:** అకాల వర్షాల వలన మార్కెట్లో కూరగాయల ధరలు ఆకాశన్నంటుతున్నాయి. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలపై పెను భారం పడుతోంది. వారి స్తోమతలో కూరగాయలు కొనలేని పరిస్థితి నెలకొంది. మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు సైతం విపరీతంగా పెరగడంతో పూట గడవని స్థితిలో ఉన్నారు. ఇప్పుడు కూరగాయల ధరలు పెరగడంతో జనాలు ఒక్కసారిగా అవాక్కవుతున్నారు. కొందరైతే కూరగాయాల కొనేందుకు ధైర్యం రాక ఉట్టిచేతులతో ఇంటి దారి పడుతున్నారు. పండుగల సీజన్ అవడంతో వాడవాడలా అన్నదానాలు, దసరా పండుగ, పెక్కు శాతం మంది శాకాహారం వైపు మొగ్గుచూపుతుండడంతో కూరగాయలకు డిమాండ్ పెరిగింది. దిగుబడి, డిమాండ్ మధ్య సమతూకం లేకపోవడం కూరగాయలు వాడకం పెరగడంతో ధరలు ఎప్పుడు తగ్గుతాయా? అని ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇటీవల కాలంలో అకాల వర్షాలతో వేసిన నారుమళ్లు కొట్టుకుపోవడంతో దిగుబడి లేక రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. వర్షాల వలన దిగుబడి తగ్గడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. ఈ క్రమంలో కూరగాయాల ధరలు ఏకంగా రూ.100కు చేరువలో ఉన్నాయి. ఇప్పటికే టమోటా రూ.100 పలుకుతోంది. ఏపీ, తెలంగాణలో గత వారం ఉల్లి కేజీ రూ.60 ఉండగా.. ఇప్పుడు రూ.80కి చేరింది. టమోటా గతవారం కేజీ రూ.50 నుంచి60 మధ్యలో ఉండగా, కొన్ని ప్రాంతాల్లో రూ.100 పలుకుతుండగా.. మరికొన్ని ప్రాంతాల్లో రూ.80 నుంచి 90 మధ్య పలుకుతోంది. దసరా పండుగ నాటికి అన్ని కూరగాయాలు రూ.100 చేరువ కావొచ్చని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. కాకినాడ రైతు బజారులో.. కాకినాడ రైతు బజారులో టమాటా రూ.40,మువ్వ వంకాయ రూ.56, బీర రూ.46, కేరేట్ రూ.40, దొండకాయ రూ.60,ఉల్లిపాయలు రూ.50, చిక్కుళ్ళు (దేశవాళీ) రూ.110, లోకల్ రూ.64, అల్లం కొత్తది రూ.50, నిమ్మకాయలు డజను రూ.60 వరకూ పలుకుతోంది.

# సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపాలి

- డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించిన కమిషనర్ భావన



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** డయల్‌యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే సమస్యల అర్జీలను సకాలంలో పరిష్కరించాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి సుమారు తొమ్మిది మంది ఫోన్ చేసి తమ సమస్యలను అధికారులకు వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో కమిషనర్ భావన నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా విని.. పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ ఇలా పలు సమస్యలపై సుమారు 35 వరకు అర్జీలు అందాయి. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ టీకే సుధాకర్, డిప్యూటీ కమిషనర్ మనోహర్, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, మేనేజర్ శిరీష్, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాకారుడు మోడెం వంశీకి ఆర్థిక సాయం అందించిన ఐటీసీ

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్



**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెం వంశీ అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు ఇటీవల యూరప్ ఖండంలోని మాల్టా దేశంలో జరిగిన అంతర్జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొని ఇండియాకు బంగారు పతకం సాధించిన సంగతి తెలిసిందే. కాగా అక్టోబర్ 4 నుంచి 13 వరకు సౌత్ ఆఫ్రికాలోని సన్ సిటీలో జరిగే కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు వంశీ ఎంపిక అయ్యారు. ఈ పోటీలకు వెళ్లడానికి ఖర్చుల నిమిత్తం రూ.1లక్ష 60వేలు పవర్ లిఫ్టింగ్ ఆఫ్ ఇండియాకి చెల్లించాల్సి ఉండగా రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి చొరవతో పట్నం అనుషారెడ్డి రూ.1 లక్ష ఆర్థిక సాయం అందించగా , మిగతా రూ.60 వేలు అవసరం ఉండగా ఐటీసీ సంస్థ తరఫున ఐటిసి మేనేజర్ చంగల్ రావు రూ.50 వేలను జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వారు ఐటీసీ సంస్థ వారికి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.టి.యు.సి యూనియన్ ప్రెసిడెంట్ కనకమేడల హరిప్రసాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జీవి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ (జీవన్ హాస్పిటల్), కోశాధికారి మహంతి వెంకట కృష్ణాజి (నేషనల్ పవర్ లిఫ్టర్) తదితరులు పాల్గొన్నారు.

# సందడిగా సండే స్కూల్

- యేసుక్రీస్తు సీయోను మినిస్ట్రీస్ చర్చిలో






**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** బాల్యం నుంచే క్రమశిక్షణ అలవడితే భవిష్యత్తులో మంచి సమాజం ఏర్పడుతుందని పాస్టర్ నవీన్ లాజరస్ అన్నారు. మండలంలోని మేడువాయి యేసు క్రీస్తు సీయోను మినిస్ట్రీస్ చర్చిలో పాస్టర్ నవీన్ లాజరస్ , హెప్సిబా లాజరస్ ఆధ్వర్యంలో సోమవారం వోకేషనల్ బైబిల్ స్కూల్(వీబీఎస్) సందడిగా జరిగింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ బెరాక మినిస్ట్రీస్ హారీష్, ప్రియా హారీష్ వారితో వచ్చిన బృందం, పిల్లలకు యాక్షన్ సాంగ్స్ లో శిక్షణ ఇచ్చారు. సండే స్కూల్ కథలు, ఆటలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో ఒనేసిము, తిమోతి, ఓబద్యా, గిద్యోనూ, పీటర్, రిబ్క తదితరులు పాల్గొన్నారు.

### సీతానగరం రోడ్డు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని
## అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే బత్తుల

**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** నియోజకవర్గంలోని అన్ని రోడ్లు త్వరితగతిన బాగు చేయాలని రోడ్లపై గోతులు, గుంతలు లేకుండా చూడాలని బత్తుల ఆదేశించారు. ప్రజా జీవనానికి రహదారులే కీలకమని రహదారుల భద్రత ప్రజల భద్రతతో సమానమని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు.రాజానగరం నియోజకవర్గంలో రాజానగరం, సీతానగరం, కోరుకొండ మూడు మండలాల్లోను రోడ్ల పరిస్థితిపై ఆర్ & బి అధికారులతో ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా సీతానగరం రహదారి పనులను సమీక్షించి త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలో ఎక్కడెక్కడ రోడ్లు మరమ్మత్తులు చేయాలో ఇప్పటికే వాటిని గుర్తించడం జరిగింది కాబట్టి ఆ పనులన్నీ వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లపై సౌకర్యవంతమైన సురక్షితమైన ప్రయాణాలు జరగాలంటే మెరుగైన రోడ్లు ఉండాలని సూచించారు. అధికారులంతా అలసత్వాన్ని వీడి రోడ్ల మరమ్మత్తులపై దృష్టి పెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ %డ% బి అధికారులు పాల్గొన్నారు.

## శాసనసభ్యులు బత్తులను మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీడీవో బత్తిన

- మండలంలో అభివృద్ధి పనులపై దృష్టి పెట్టండి



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణను ఎంపీడీవో బత్తిన అశోక్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం ఇటీవల నూతనంగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించిన బత్తిన అశోక్‌కుమార్ జనసేన పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం బత్తుల మాట్లాడుతూ ఎల్లవేళలా అందుబాటులో ఉండి, మండల అభివృద్ధితో పాటు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అదేవిధంగా త్వరలో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల పైన దృష్టి కేంద్రీకరించి, ప్రణాళిక బద్ధంగా పనులు వేగవంతం చేయడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సామ్యూల్, పుణ్యమూర్తుల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## శాసనసభ్యులు బత్తులను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీఎం సూరమ్మ



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణను కోరుకొండ మండల డ్వాక్రా సంఘాల ఏపిఎం సూరమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం జనసేన పార్టీ కార్యాలయంలో శాసన సభ్యులు బలరామకృష్ణను సూరమ్మ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా రాజమహేంద్రవరం నుండి సూరమ్మ కోరుకొండ మండలానికి విచ్చేశారు. అదేవిధంగా కోరుకొండ ఏపీఎంగా పనిచేసిన జయంతి రాజు బదిలీపై గోకవరం మండలానికి వెళ్లారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల సభ్యులకు అందుబాటులో ఉంటూ ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ కార్యక్రమాలను సకాలంలో ప్రజలకు చేరవేయాలన్నారు. ఈ సందర్భంగా సూరమ్మకు అభినందనలు తెలియజేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## శివ కామేశ్వరి పీఠంలో ఘనంగా 33వ శరన్నవరాత్రి వేడుకలు

- దక్షిణామూర్తి సిద్ధాంతి ఆధ్వర్యంలో సుహాసినిలచే కుంకుమార్చనలు నిర్వహణ
- పీఠం ప్రాంగణంలో నిత్యాన్నదానం,అమ్మ వారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరణ





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక జె.ఎన్ రోడ్ లోని జీవీకే హాస్పిటల్ ఎదురుగా షిరిడి సాయి మార్గ్ వీధిలో గల శ్రీ శివకామేశ్వరీ పీఠంలో ఈమని దక్షిణామూర్తి సిద్ధాంతి ఆధ్వర్యంలో 33వ శరన్నవరాత్ర మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శరన్నవరాత్ర మహోత్సవాలలో భాగంగా మంగళవారం సుహాసిని పూజలు నిర్వహించారు. జపహోమాదులు, రుద్రాభిషేకం, చండీ హోమం, గోపూజలను శాస్త్రోక్తంగా జరిపారు. ఈసందర్భంగా దక్షిణామూర్తి మాట్లాడుతూ సిద్ధాంతి శరన్నవరాత్రి వేడుకలను ప్రతి ఏడాదిలాగే ఈ ఏటా కూడా ఘనంగా జరుపుతున్నామన్నారు. రాజమండ్రి, పరిసర ప్రాంతాల నుంచే కాకుండా జిల్లా వ్యాప్తంగా భక్తులు తరలివచ్చి అమ్మ వారిని దర్శించుకుని అనుగ్రహం పొందుతున్నట్లు చెప్పారు. తమ పీఠంలో సుహాసినిలచే కుంకుమార్చన పూజలు వైభవంగా నిర్వహించామన్నారు. 9వ తేదీన బుధవారం ఉదయం 8 గంటలకు సరస్వతి పూజ జరిపి విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేస్తామని వివరించారు. అలాగే వారికి సరస్వతి మంత్రం ఉపదేశిస్తామన్నారు. పీఠం ప్రాంగణంలో ప్రత్యేకంగా అలంకరించిన కుజగ్రహ మండపరాధన అందరినీ విశేషంగా ఆకట్టుకుంది. ఈ నెల 12వ తేదీ వరకు జరిగే శరన్నవరాత్ర మహోత్సవాల్లో భక్తజనులు పాల్గొని, అమ్మ వారిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు. పీఠం ప్రాంగణంలో నిత్యాన్నదాన కార్యక్రమాన్ని ఉత్సవ కమిటీ పర్యవేక్షించింది.

## కె.వి.వి.ఎస్.ప్రసాద్‌కు 'గురుబ్రహ్మ అవార్డు' పురస్కారం ప్రదానం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** శనివారం ఆనంద్ రిజెన్సీ పందిరి హాల్ లో 'ఆదర్శ గురువులకు సత్కార సమారోహం' రాజమహేంద్రవరం ఎడ్యుకేషన్ స్పెషల్ విద్యారంగం పత్రిక వారు "గురుబ్రహ్మ అవార్డు"తో శనివారం ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమంలో కె.వి.వి.ఎస్. ప్రసాద్‌కు ఆదర్శ గురువు పురస్కారం బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్. గంగిరెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్, టి.నగరత్నం, కరస్పాండెంట్ అక్షరశ్రీ విద్యాసంస్థలు, సారథి, ప్రసిడెంట్ రాజమండ్రి ప్రెస్ క్లబ్ మరియు పలువురు పెద్దల సంయుక్త సరదామ్యంలో సుమారు నూట ఇరవై మంది ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి వి.వాసు దేవరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్.పి.గంగిరెడ్డి, ప్రతిభా విద్యాసంస్థల డైరెక్టర్ మూర్తి,అక్షరశ్రీ విద్యా సంస్థల కరస్పాండెంట్ టి.నాగరత్నం, సరస్వతి విద్యాసంస్థల డైరెక్టర్ పి.గంగాధర రావు,ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ జి.సుధాకర్ పాల్గొన్నారు.

## నగర దేవాంగ సంక్షేమ సంఘ సమావేశం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి జాంపేట శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి కళ్యాణ మండపం లో రాజమండ్రి దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజమండ్రి దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షులు రొబ్బి విజయ్ శేఖర్ అధ్యక్షతన సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో ఇటీవల మరణించిన దేవాంగ ప్రముఖులు శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి కళ్యాణమండపం ఉపాధ్యక్షులు వేమన మహేశ్వరరావు,నగర దేవాంగ సంఘ కోశాధికారి పడాల సూర్య కోటేశ్వరరావు, ప్రముఖ పత్రిక సంపాదకులు, నగర దేవాంగ గౌరవ సలహాదారు పడాల వీరభద్రరావుల మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారు అందించిన సేవలను కొనియాడారు.

ప్రతి ఏడాది నిర్వహించే కార్తీక వనసమారాధన వన భోజనాల గురించి చర్చించుటకు ఈ నెల 27వ తేదీన ఇదే కళ్యాణమండపంలో సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శి కాలెపు సత్యనారాయణ మూర్తి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుచ్చల రామకృష్ణ, రాష్ట్ర దేవాంగ అధాకార ప్రతినిధి కేకే సంజీవ రావు, గంపా సోమలింగేశ్వరరావు, కొమ్మన వెంకటేశ్వరరావు, బళ్ళా సత్య నారాయణ, ద్వారా పార్వతి సుందరి, బీరా శ్యామలరావు, బళ్ళా శ్రీనివాసరావు, ముప్పన శ్రీనివాస్, పూర్ణిమ ప్రసాద్, ములకల సత్యనారాయణ, మయూరి శ్రీనివాస్, పిచ్చిక అనిల్ కుమార్, కొమ్మన శ్రీనివాస్ భద్రం, బూడిద సరత్ కుమార్, అల్లంకి మణికంఠ, గంపా గిరి, నల్లా శివశంకర్, ఆకాశపు గోపాలరావు, పింజర్ల భాస్కరరావు, ఎన్.తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## పరమ హంస యోగానంద నేత్రాలయ మరియు రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం లంకూరు గ్రామం కస్తూర్బా గాంధీ ఆశ్రమం నందు పరమ హంస యోగానంద నేత్రాలయం మరియు రాజమహేంద్రవరం రామకృష్ణ మిషన్ ఆధ్వర్యంలో 300 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని డాక్టర్ యన్నమని రామచంద్రరావు,డాక్టర్ రాయుడు శ్రీనివాస్,డాక్టర్ సత్యం రమేష్ బాబు విలేకరులకు తెలిపారు. ఈ కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న వారికి రక్త,నీరుడు,థైరాయిడ్ పరీక్షలు ఉచితంగా 300 నిర్వహించి ఉచితంగానే మందులు ఇవ్వడం జరిగిందని అన్నారు. అధికంగా కంటి సమస్య ఉన్న వారిని 18 మందిని గుర్తించడం జరిగిందని వీరిని మెరుగైన వైద్యం కోసం కంటి ఆపరేషన్ నిమిత్తం వేమగిరి తరలించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ ఆశ్రమం ప్రతినిధి జి సుశీల, యన్నమని వెంకటరమణ,కె శ్రీనివాస్, చంటిబాబు, పాంద్రు సురేష్, పాంద్రు చిన్మయ చౌదరి,తదితరులు పాల్గొన్నారు.

## సీతానగరం పిహెచ్సిలో ఆశా డే



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండల కేంద్రం పిహెచ్సిలో ప్రభుత్వ వైద్యాధికారి ఆధ్వర్యంలో ఆశా డే ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారి ఆశాలను ఉద్దేశించి వారు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలను చైతన్యవంతులను చేయాలని, గర్భిణీలు బాలింతలకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వారికి తెలియ చెప్పాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉండేటట్లు ప్రజల్ని ప్రోత్సహించాలని ఇది ఒక గొప్ప బాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి ఎన్. రాజు, పిహెచ్ఎన్, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

### ఎంపిడిఓను మర్యాద పూర్వకంగా కలసిన తెదేపా నేతలు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం ఎంపీడీవోగా ఎం.భారతి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం నాయ కులు సింగవరం సర్పంచ్ సంగాన చినపోసియ్య మరియు సీతానగరం మండల తెలుగుదేశం సోషల్ మీడియా కన్వీనర్ పుక్కాల శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆంధ్రులకు రాష్ట్ర భవిష్యత్ కావాలా.. పవన్ కళ్యాణ్ కామెడీ కావాలా..?

- అమరావతే రాజధాని అంటే ఆంధ్రుల సంపద..గోడకు సున్నం వేసినట్టే..
- శ్రీవారి ప్రసాదం నెయ్యిలో జంతు కొవ్వు కలవటం నిజమా..అబద్దామా?
- పాలన చేతకాక దైవ మనోభావాలతో రాజకీయ విష కాలుష్యాన్ని ప్రోత్సహిస్తున్నారు
- మేడా శ్రీనివాస్ ఏద్దేవా

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** కాలం చెల్లిన నేటి పాలకులతో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ కు అత్యంత ప్రమాదం పొంచి వుందని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టీ వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పుట్టేడు కష్టాల్లో ఉన్నటువంటి నవ్యాంధ్ర ప్రదేశ్‌కు పాలనా అవినీతి, పెత్తందారి ఆధిపత్యం కారణంగా అభివృద్ధి శున్యంగా మారిందని, రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణాలతోనే 10 ఏళ్లుగా కాలం వెళ్ళబుచుతున్నారని, వేల కోట్లు పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చేస్తున్నాయని కొన్ని కార్పొరేట్ మీడియాల్లో ప్రధాన వార్తలుగా ప్రజలు చదుకోవటం తప్ప మారే అభివృద్ధి లేకపోయిందనీ, ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ఇతర రాష్ట్రాలకు తరలించుకు పోతున్నా మన పాలకులు శుద్ధ పప్పులు వలే చూస్తు పళ్ళు ఈకలిస్తుండటం విశేషం, రాష్ట్ర విభజన అనంతరం ఏ ఒక్క అభివృద్ధి లేకపోగా ఉపాధి మార్గాల కోసం ఆంధ్రులు ఇతర ప్రాంతాలకు వలసలు పోతున్నారని, మన పాలకుల అవినీతి దాహంకు పట్టభద్రులైన మన రాష్ట్ర యువత కూలి పనులకు పోతున్నారని, నవ్యాంధ్రప్రదేశ్ భవిష్యత్ ను 29 గ్రామాల ఆధిపత్య రాజకీయాలకు దాసోహం చేసే విధంగా అమరావతిని రాజధానిగా ప్రకటించటం మూరపు చర్య కాదా అని, మొత్తం నిపుణుల కమిటీలు, చివరకు ప్రపంచ బ్యాంక్ సైతం అమరావతి రాజధానిగా వద్దు అని చెప్పినా మొండిగా అమరావతినే రాజధానిగా ముందుకు కోన సాగించే ప్రయత్నం చేయటం రాజ్యాంగ వ్యతిరేకమని ,సాక్షాత్తు ప్రకృతే ఒక విపత్తుగా సాక్ష్యం ఇచ్చినా ప్రక్క రాష్ట్రాల రాజధానులను ఉదాహరణలుగా చెప్పుకుంటు పాలనా అబద్దాలతో రాజకీయ కాలక్షేపం చేసు కోవటం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రాణా లోడ్డి సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ను మోడీ సర్కార్ ప్రైవేట్ , కార్పొరేట్ శక్తులకు దారా దత్తం చేసే కుట్రలు చేస్తున్నా మన పాలకులు చోధ్యం చూస్తున్నారని, మన ఆంధ్ర రాష్ట్ర సంపదను మన పాలకులు సాక్షిగా రాజమర్గంలో రాజకీయ దొంగలు దోచుకుపోతున్నారని, మన రాష్ట్రం వెలకట్టలేని మహా సంపద గల రాష్ట్రం అని, సహజ సిద్ధమైన ప్రకృతి సంపద ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఆస్తి అని , ఒక ప్రక్క స్టీల్ ప్లాంట్ ,మరో ప్రక్క రైల్వే డివిజన్ ,కేజీ బేసిన్ లక్షల సంపద దోపిడీకి క్షుద్ర కుట్రలు జరుగుతున్నా ఆంధ్ర పాలకులు నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరిస్తున్నారని,రాష్ట్ర భవిష్యత్ ఘోరాతి ఘోరంగా నష్టపోతున్నా బాప్టిస్ట్ పవన్ కళ్యాణ్ కామెడీతో యువత దృష్టి మళ్లీస్తున్నారని , పొంతన లేని మాటలతో ఆంధ్రప్రదేశ్ లో రాజకీయ కాలుష్యానికి కారకులవుతున్నారని , పచ్చి అబద్దాలను , రాజకీయ మోసాలను పవన్ కళ్యాణ్ అస్త్రంగా మార్చుకుని యువత బంగారు భవిష్యత్ కు శాపంగా మోకాలు అడ్డు పెడుతున్నా రని,డైవర్షన్ రాజకీయా లతో పవన్ కళ్యాణ్ కామెడీ రాజకీయాలు చేస్తు విలువైన ఆంధ్రప్రదేశ్ భవిష్యత్‌కు అడ్డ దిడ్డంగా మారారని, ఎందుకో పవన్ కళ్యాణ్‌కు ఆంధ్రప్రదేశ్ పైన, ఆంధ్రుల పైన ఎనలేని కోపం, కక్ష వుందని,అందుకనే మాతృ రాష్ట్ర అభిమానం పవన్ కళ్యాణ్ లో ఎక్కడా కనపడదని, బాప్టిస్ట్ రాజకీయాలతో మత సామరస్యానికి విఘాతం కల్గిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ లో ఒక పథకం ప్రకారం కుట్ర రాజకీయాలకు ఆజ్యం పోస్తున్నారని ఆయన తీవ్ర ఆరోపణ చేసారు. శ్రీ వారి లడ్డు ప్రసాదం నెయ్యిలో సరైన నిర్ధారణ లేకుండానే బాప్టిస్ట్ పవన్ కళ్యాణ్ లడ్డులో కల్తీ జరిగిందని , నెయ్యిలో పంది కొవ్వు కలిసిందని ఒకసారి, మరో సారి ఆవు కొవ్వు కలిసిందని , సందర్భాన్ని బట్టి జంతు అవశేషాలు కలిసాయని పొంతన లేని



రాజకీయ ఆరోపణలతో ప్రపంచంలో గల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి భక్తుల మనోభావాలను బాప్టిస్ట్ పవన్ కళ్యాణ్ గాయపరిచారని, నెయ్యి కల్తీ పై నేటికి నిజాన్ని నిగ్గు తేల్చలేదని, పైగా రాష్ట్రంలో మత కలహాలను ప్రేరేపించే విధంగా రెచ్చ గొట్టే ప్రసంగాలు చేస్తున్నారని, శ్రీ వారి ప్రసాదంలో కల్తీ జరిగిందా ! లేదా అనే వాస్తవాన్ని తేల్చకపోతే బాప్టిస్ట్ పవన్ కళ్యాణ్ పై చట్టపరమైన చర్యలు తప్పవని , మైనర్ బిడ్డ క్రిష్టియన్ అయినప్పుడు తండ్రి హిందువు అవుతాడా ! పవన్ కళ్యాణ్ తో టి టి డి ఆలయ ఈ వో మల్లికార్జున రావు నిబంధనల మేరకు డిక్లరేషన్‌పై సంతకం తీసుకోక పోవటం బాధ్యతారాహిత్యమని , ఈ ఘటనపై ఈ వో చట్టపరమైన చర్యలు ఎదుర్కొక తప్పదని ,పవన్ కళ్యాణ్ స్వయంగా తాను ఒక స్నేహితుని ద్వారా బాప్టిజం తీసుకున్నట్టు తనకు తాను చెప్పుకున్నా అన్యమతస్తుడైనా పవన్ కళ్యాణ్ తో ఈ వో సంతకం చేయించుకోక పోవటం క్షమించరాని నేరమని,"గో "మాంసం తినండి,నేను తింటాని అని స్వయం ప్రకటన చేసుకున్న పవన్ కళ్యాణ్ పవిత్ర శుద్ధి స్నానం చేయకుండా శ్రీవారి దర్శనం చేయటం ఆఘమ శాస్త్ర నిబంధనలకు అపచారం అని ఈవో కు, వేద పండితులకు తెలియదా ! తెలిసి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారా !నేటి పాలకుల నీచ రాజకీయాలకు శ్రీ వారి పవిత్ర క్షేత్రాన్ని,అశేష భక్తుల మనోభావాలను కలుషితం చేయాలనుకోవటం క్షమించారాని ఘోర అపచారంగా భావించాలని ఆయన తీవ్ర ఆవేదన చెందారు.సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు.ఈ సమావేశంలో అర్పిసి సెక్యూలర్స్ సర్వశ్రీ డి వి రమణమూర్తి,సిమ్మా దుర్గారావు,ఎమ్ డిహుస్సేన్, దూడ్డే త్రినాద్, కారుమూరి యుగంధర్, సుంకర వెంకట భాస్కర రంగారావు , దూడ్డే సురేష్,వర్ధనపు శరత్ కుమార్ , దోషి నిషాంత్ ,వల్లి శ్రీనివాసరావు , అల్లాడ రమేష్ కుమార్ , బత్తెన శివన్నారాయణ,సమ్మెంగి తేజ,మాసా అప్పాయమ్మ, అడపా శేషగిరి, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా 300 మంది మహిళలతో కలశాలతో ఊరేగింపు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు,వై శ్రీను



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** దేవి నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా అంగరంగ వైభవంగా 300 మంది మహిళలతో కలశాలతో ఊరేగింపు నిర్వహించారు. శ్రీ దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో



భాగంగా కోరుకొండ రోడ్డులోని శ్రీ సాయి కనకదుర్గ ఆలయం వద్ద సోమవారం జొన్నాడ వీర వెంకట సుబ్బారావు శ్రీమతి శ్రీదేవి దంపతుల ఆధ్వర్యంలో దేవి నవరాత్రి మహోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 300 మంది మహిళలతో కలశాల ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, జనసేన సిటీ ఇంచార్జ్ వై శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సనాతన ధర్మం పరిరక్షణకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దీక్షకు మద్దతుగా 300 మంది మహిళలతో కలశాల ఊరేగింపు నిర్వహించినట్లు తెలిపారు. గరగనృత్యం, కోయ డాన్స్, మేళతాళాలతో ఊరేగింపు జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి కనకదుర్గ ఆలయం కమిటీ సభ్యులు కంటిపూడి శ్రీనివాస్,పద్మావతి, దుద్దిపూడి శ్రీనివాస్,పద్మావతి, జోన్నాడ వీర వెంకట సుబ్బారావు, శ్రీదేవి,మాజీ కార్పొరేటర్ పాలవలస వీరభద్రరావు,జవ్వాది మురళీకృష్ణ, దుర్గ, పినిశెట్టి సుబ్బరాజు,దాసరి గురునాథ్,సత్తి సత్యనారాయణ, కాలెపు రవి, రాయుడు, మార్ని డి బాల,సుభాషిణి, పద్మావతి,దేవి, రాజీ, వి.భీమ శంకర్, బి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా బాలమందిర్ ప్రధాన ఉపాధ్యాయుడుకి గురుబ్రహ్మ అవార్డు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నంకి రాజమహేంద్రవరం ఎడ్యుకేషన్ స్పెషల్ విద్యారంగం పత్రిక వారు "గురు బ్రహ్మ అవార్డు'తో శనివారం ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా రాజమహేంద్రవరం ఆనంద్ రీజెన్సీలో జరిగిన సన్మాన కార్యక్రమంలో జి.సుధాకర్ రిజిస్ట్రార్ నన్నయ్య యూనివర్సిటీ, కె వాసుదేవరావు జిల్లా విద్యాశాఖాధికారి తూర్పు గోదావరి జిల్లా, గంగిరెడ్డి డైరెక్టర్ ఆదిత్య విద్యాసంస్థలు చేతులు మీదుగా మెమెంటో, శాలువా, పూలదండ వేసి సత్కరించారని కరస్పాండెంట్ రామోజు అనురాధ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, బంధుమిత్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# సినిమా హిట్టవ్వాలని ఉపవాస దీక్ష చేపట్టిన కావ్య థాపర్ టాలీవుడ్

లో హీరోయిన్ గా నిలదొక్కుకోవడానికి గట్టిగా ట్రై చేస్తున్న అందాల భామల్లో కావ్య థాపర్ ఒకరు. 2018లో 'ఈ మాయ పేరేమిటో' అనే చిన్న సినిమాతో టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ.. తెలుగులో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. అందం, అభినయం రెండూ ఉన్నా సరే, అనుకున్నంత క్రేజ్ తెచ్చుకోలేకపోయింది. అవకాశాలు అందుకుంటోంది కానీ, విజయాలు సాధించలేకపోతోంది. 'ఊరి పేరు భైరవకోన' డీసెంట్ గా ఆడినా, 'డబుల్ ఇస్మార్ట్' మూవీ డిజాస్టర్ గా మారింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు 'విశ్వం' సినిమాపైనే బోలెడన్ని ఆశలు పెట్టుకుంది కావ్య. గోపీచంద్, కావ్య థాపర్ జంటగా నటించిన లేటెస్ట్ మూవీ "విశ్వం". శ్రీను వైట్ల దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, చిత్రాలయం స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇప్పటికే అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని దసరా పండగ సందర్భంగా థియేటర్లలోకి రావడానికి రెడీ అయింది.

అక్టోబర్ 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది. ఈ సినిమా కచ్చితంగా మంచి హిట్ అవుతుందని, తనకు మంచి పేరు తెచ్చిపెడుతుందని కావ్య నమ్మకంగా ఉంది. విశ్వం సినిమాలో కాస్ట్యూమ్ డిజైనర్ రోల్ ప్లే చేసింది కావ్య థాపర్. ఆమెది మోడ్రన్ గా ఉండే అమ్మాయి పాత్ర. ఆమె క్యారక్టర్ లో కాస్త గ్రే షేడ్ కనిపిస్తుందని టాక్. ఇప్పటి వరకూ సరైన సక్సెస్ రుచి చూడని ఈ బ్యూటీ.. ఈసారి ఎలాగైనా హిట్టు కొట్టాలని స్ట్రాంగ్ గా ఫిక్స్ అయిపోయింది. అందుకే సినిమా బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించాలని కోరుకుంటూ పూజలు చేయడమే కాదు, ఉపవాస దీక్ష చేపట్టింది. తన లైఫ్ లోనే మొదటిసారిగా నవరాత్రికి సంధర్భంగా తొమ్మిది రోజుల పాటు ఫాస్టింగ్ చేస్తున్నట్లుగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపింది. మరి ఆమె పూజలు ఫలించి విజయ దశమికి మంచి విజయం వరిస్తుందేమో చూడాలి. యూఎస్ టార్గెట్‌తో సాలిడ్ హైప్ నిజానికి 'విశ్వం' సినిమా కావ్య థాపర్ తో పాటుగా డైరెక్టర్ శ్రీను వైట్ల, హీరో గోపీచంద్, నిర్మాత విశ్వ ప్రసాద్ కు కూడా కీలకమనే చెప్పాలి. వరుస ఫ్లాపులతో సతమతమవుతున్న గోపీ, హిట్టు కొట్టి మళ్ళీ ట్రాక్ లోకి రావాలని చూస్తున్నారు. దాదాపు ఆరేళ్ల తర్వాత మెగా ఫోన్ పట్టిన శ్రీను వైట్ల.. బ్లాక్ బస్టర్ తో బౌన్స్ బ్యాక్ అవ్వాలని భావిస్తున్నారు. అలానే కమర్షియల్ సక్సెస్ సాధించి లాభాలు వెనసుకోవాలని ప్రొడ్యూసర్స్ చూస్తున్నారు. కాబట్టి వీరందరికీ ఈ సినిమా తప్పకుండా హిట్టవ్వాల్సిన అవసరం ఉంది. ఇకపోతే టాలీవుడ్ మేకర్స్ దృష్టిని ఆకర్షించడానికి, కావ్య థాపర్ తెలుగు భాష మీద పట్టు సాధించడానికి కష్ట పడుతోంది. టీచర్ ను పెట్టుకొని తెలుగు నేర్చుకుంటోంది. 'విశ్వం' సినిమా రిలీజ్ అవ్వకముందే అమ్మడు మరో మూడు కొత్త ప్రాజెక్ట్స్ కు సైన్ చేసినట్లు తెలుస్తోంది. త్వరలోనే వీటికి సంబంధించిన వివరాలు వెల్లడి కానున్నాయని తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపింది.

సినీ వాయిస్ CINEMA

సౌత్ సినిమా ఇండస్ట్రీలో సంయుక్త మీనన్ తన ప్రత్యేకమైన గుర్తింపును సృష్టించుకుంటోంది. ఇప్పటి వరకు తాను చేసిన పాత్రలతోనే ప్రేక్షకులను మెప్పించిన ఈ అందాల భామ, ఇప్పుడు లేడీ ఓరియెంటెడ్ సినిమాతో వస్తోంది. సాధారణంగా గ్లామర్ హీరోయిన్స్ నాయికా ప్రాధాన్యత ఉన్న చిత్రాల వైపు కేవలం తమ కెరీర్‌లో ఒక స్థాయిని చేరుకున్న తర్వాతే మొగ్గు చూపుతారు. అయితే సంయుక్త, తన కెరీర్ ప్రారంభంలోనే ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని, ఈ కొత్త ప్రయోగంలోకి అడుగుపెట్టింది. రాజేష్ దండా నిర్మాణంలో హాస్య మూవీస్ పతాకంపై ఈ లేడీ ఓరియెంటెడ్ సినిమాను రూపొందిస్తున్నారు. రాజేష్ ప్రస్తుతం సందీప్ కిషన్‌తో 'మజాకా' అనే సినిమా తీస్తున్నారు. 'మజాకా' పూర్తయిన వెంటనే సంయుక్త మీనన్ ప్రధాన పాత్రలో రూపొందించే ఈ కొత్త సినిమాను పట్టా లెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి యోగేష్ దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్ర ప్రారంభోత్సవం రేపు లాంఛనంగా జరగనుంది. సంయుక్త ఈ సినిమాలో ప్రధాన పాత్ర పోషించనుండగా, ఈ ప్రాజెక్టుకు సంబందించిన వార్తలు పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారాయి. ఉన్నత స్థాయి కథతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో సంయుక్త మీనన్ నటనకు మంచి అవకాశం ఉందని తెలుస్తోంది. కథ వినగానే రెండు రోజుల్లోనే సంయుక్త ఈ ప్రాజెక్ట్‌కి ఓకే చెప్పిందట.

కథా నేపథ్యంలో కొత్తదనం ఉండటమే కాకుండా, తన పాత్రకు గల ప్రాధాన్యత సంయుక్తను ఆకట్టుకున్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని 2025 వేసవిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ లేడీ ఓరియెంటెడ్ సినిమా కోసం నిర్మాత రాజేష్ దండా భారీ బడ్జెట్ కేటాయించారని సమాచారం. దాదాపు రూ.15 కోట్లతో ఈ చిత్రాన్ని నిర్మించేందుకు నిర్మాత వెనుకాడడం లేదని తెలుస్తోంది.

ఒక లేడీ ఓరియెంటెడ్ సినిమాకి ఇంత భారీ బడ్జెట్ కేటాయించడం కొంత అరుదైన విషయం. ఇది చిత్రంపై ఉన్న అంచనాలను మరింత పెంచుతోంది. ఇది మాత్రమే కాకుండా, సంయుక్త ప్రస్తుతం లారెన్స్‌తో ఒక ప్రాజెక్ట్‌లో భాగమైంది. అలాగే, బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా నటిస్తున్న మరో సినిమాలో కూడా హీరోయిన్‌గా నటిస్తోంది.




# టి20 మహిళ వరల్డ్ కప్ లో అంపైరింగ్ రగడ



ఇప్పటివరకు టి20 ప్రపంచకప్ గెలవని భారత మహిళల జట్టు ఎన్నో ఆశలతో తాజాగా మొదలైన ప్రపంచ కప్ లో ప్రయాణం ప్రారంభించింది. తొలి మ్యాచ్ న్యూజిలాండ్ వంటి సమఉజ్జీతోనే పడింది. అందులోనూ కఠినమైన గ్రూప్ లో ఉన్న భారత్ కు ఈ మ్యాచ్ లో గెలవడం చాలా కీలకం. కఠినమైన గ్రూప్ అని ఎందుకు అంటున్నాం అంటే.. ఇష్టపివరకు 8 టి20 ప్రపంచ కప్ లు జరగ్గా.. ఆస్ట్రేలియా ఆరుసార్లు (2010, 2012, 2014, 2018, 2020, 2023) నెగ్గింది. ఇంగ్లాండ్ (2009), వెస్టిండీస్ (2016) ఒక్కోసారి గెలిచాయి. 2020లో తొలిసారి టీ20 ప్రపంచకప్ ఫైనల్ చేరిన భారత్.. ఆస్ట్రేలియా చేతిలో ఓడింది. కాగా.. భారత్ ఉన్న గ్రూప్ లోనే ఆస్ట్రేలియా ఉంది. మరో ప్రమాదకర జట్టు పాకిస్థాన్ కూడా ఇదే గ్రూప్ లో ఉంది.

పురుషుల కప్ కొట్టారు.. మరి మహిళలు..

జూన్ లో జరిగిన పురుషుల టి20 ప్రపంచ కప్ ను భారత్ గెలుచుకుంది. దీంతో అమ్మాయిలు కప్ కొట్టేది ఎప్పుడు అని ప్రశ్న వస్తోంది. మంచి ఆల్ రౌండ్ బలం ఉన్న భారత జట్టుపై అంచనాలూ భారీగానే ఉన్నాయి. అయితే, 10 జట్లు అయిదేసి జట్లుగా విడిపోయి మిగతా జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడతాయి . లీగ్ దశలో టాప్-2 జట్లు సెమీస్ కు వెళ్తాయి. శుక్రవారం.. తొలి మ్యాచ్ లో భారత్ న్యూజిలాండ్ ను ఎదుర్కొంది. బలాబలాల ప్రకారం చూస్తే భారత్ దే కాస్త పైచేయి. కానీ, పరాజయం పాలైంది. 161 పరుగుల లక్ష్య ఛేదనలో టీమ్ ఇండియా 102 పరుగులకే కుప్పకూలింది.


ఔటా కాదా..?

భారత్- న్యూజిలాండ్ మ్యాచ్ లో ఔటైనట్లు భావించిన న్యూజిలాండ్ బ్యాటర్ అమేలియా కెర్ ను వెనక్కు పిలిపించడంపై భారత మహిళా క్రికెటర్ జెమీమా రోడ్రిగ్స్ విమర్శలు వ్యక్తం చేస్తోంది. అమేలియా రనౌట్ సంగతిని అంపైర్ల దృష్టికి తీసుకెళ్లినా.. ఫలితం భారత్ కు వ్యతిరేకంగానే వచ్చింది. అయితే, దీనిపై రోడ్రిగ్స్ మాట్లాడుతూ.. అంపైర్ నిర్ణయాలను గౌరవిస్తామని.. కానీ, ఇది మాత్రం అత్యంత దారుణమని వ్యాఖ్యానించింది.

అసలు ఏం జరిగింది?

న్యూజిలాండ్ ఇన్నింగ్స్ లో 14వ ఓవర్ చివరి బంతిని ఎక్స్‌ట్రా కవర్స్ వైపు పంపిన అమేలియా పరుగు తీసింది. స్క్వేర్ లెగ్ అంపైర్ బంతి పూర్తయిందన్న ఉద్దేశంతో షూ లేస్ కట్టుకుంటూ కనిపించింది. కానీ, బ్యాటర్లు అమేలియా, సోఫీ రెండో పరుగు కోసం ప్రయత్నించారు. హర్మన్ నుంచి బంతి అందుకున్న వికెట్ కీపర్ రిచా ఘోష్ అమేలియాను రనౌట్ చేసింది. దీంతో అమేలియా కూడా ఔట్ గా భావించి పెవిలియన్ వైపు వెళ్లసాగింది. కానీ అంపైర్ బంతి అప్పటికే డెడ్ అయినట్లు ప్రకటించి వెనక్కి పిలిచింది. భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ దీనిపై అంపైర్ తో వాదించినా ఫలితం లేకపోయింది. అమేలియా తర్వాతి ఓవర్లోనే ఔటైంది. దీనిపై రోడ్రిగ్స్ మాట్లాడుతూ.. బౌలర్ దీప్తికి అంపైర్ క్యాప్ ఇవ్వడం తాను చూడలేదని.. న్యూజిలాండ్ బ్యాటర్లు రెండో రన్ కోసం పరుగుపెట్టారని చెప్పింది. అమేలియానే కాదు మేం కూడా ఓవర్ పూర్తి కాలేదనే ఉద్దేశంతోనే ఉన్నామని తెలిపింది. కెర్ రనౌట్ అయినట్లుగా భావించామంది. అంపైర్ నిర్ణయం మాత్రం వేరేగా వచ్చిందని.. అది తమ చేతుల్లో లేదని పేర్కొంది. ఈ మ్యాచ్ లో కెర్ 22 బంతులాడి 13 పరుగులే చేసింది. కాబట్టి ఆమె క్రీజులో ఉంటేనే భారత్ కు లాభం. కెర్ రనౌట్ కాకపోవడంతో వచ్చిన నష్టమేమీ లేదన్నమాట.

# భారత్.. పాక్.. ప్రపంచ క్రికెట్ లో ఓ కృష్ణుడు.. ఓ కుచేలుడు




పోలికలో ఏమైనా అభ్యంతరాలు ఉండవచ్చేమో కానీ.. పోల్చిన తీరు మాత్రం నిజంగా అలాంటిదే. ప్రపంచ క్రికెట్ లో భారత్, పాకిస్థాన్ రెండూ పెద్ద జట్లే.. ఉమ్మడి భారత దేశ విభజన అనంతరం ఏర్పడిన పాక్.. భారత్ తో పాటే క్రికెట్ లో బలమైన శక్తిగా ఎదిగింది. గత 40 ఏళ్లలో చూసినా.. ఇమ్రాన్ ఖాన్, వసీం అక్రమ్, వకార్ యూనిస్, ఇంజమాముల్ హక్, షోయబ్ అక్తర్ వంటి ఎందరో దిగ్గజాలు పాక్ నుంచి వచ్చారు. కానీ, ఇప్పుడు ఆ దేశ క్రికెట్ పరిస్థితి చూస్తుంటే..? ప్రపంచ క్రికెట్ లో ఇప్పుడు అత్యంత ధనిక బోర్డు ఏదంటే అది భారత క్రికెట్ కంట్రోల్ బోర్డు (బీసీసీఐ) అని చెప్పాలి. కేవలం ఐపీఎల్ ను చూసుకున్నా రూ.లక్ష కోట్ల విలువైన లీగ్ అది. ఈ లీగ్ లో 2024లో ఆడిన ఓ ఆటగాడికి (విదేశీ) దక్కిన వేలం మొత్తం రూ.25 కోట్లు కావడం విశేషం. అంతేకాదు.. రూ.20 కోట్లు పొందినవారూ ఉన్నారు. ఇక అది వదిలిపెట్టినా.. వచ్చే ఏడాది జరిగే లీగ్ లో ఓ మార్పు చేశారు. దాని ప్రకారం లీగ్ మ్యాచ్ లు ఆడేందుకు ఎంపికైన ఆటగాళ్లకే మ్యాచ్ ఫీజుగా రూ.7.50 లక్షలు రానున్నాయి. కాంట్రాక్ట్ మొత్తంతో పాటు ఒక ఆటగాడు అన్ని మ్యాచ్ లు ఆడితే రూ.1.05 కోట్లు దక్కుతాయి.

అంటే కేవలం ఐపీఎల్ ద్వారానే మ్యాచ్ ఫీజుగా రూ.కోటి వస్తున్నాయి. ఇక జాతీయ జట్టులో గ్రేడ్ ప్రకారం చూస్తే ఏ ప్లస్ గ్రేడ్ ఆటగాళ్ల కాంట్రాక్టు రూ.7 కోట్లు. కానీ, పాకిస్థాన్ పరిస్థితి మాత్రం.. భారత్ తో పాటే ఓ దశలో ప్రపంచ క్రికెట్ లో గట్టి జట్టుగా ఉంది పాకిస్థాన్. కానీ, దాని జట్టు ప్రదర్శనే కాదు.. క్రికెట్ బోర్డు ఆర్థిక పరిస్థితి కూడా దిగజారింది. జాతీయ క్రికెటర్లకే 4 నెలలుగా జీతాలు ఇవ్వలేని దైన్యం. దీంతో బోర్డు దివాలా అంచున ఉందంటున్నారు.

# ధోనీ కోసం ఐపీఎల్ రూల్స్ చేంజ్..



ఇటీవల వెల్లడై ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) సీజన్ 18 నిబంధనలు చర్చనీ యాంశంగా మారాయి. మరీ ముఖ్యంగా అన్ క్యాప్డ్ ప్లేయర్ విషయంలో.. ఐదేళ్లు జాతీయ జట్టుకు ఆడకుంటే అలాం టివారిని అన్ క్యాప్డ్ పరిగణించే రూల్ ఇది. అంటే.. 2020 ఆగస్టు 15న రిటైరైన భారత దిగ్గజ ఆటగాడు మహేంద్ర సింగ్ ధోనీకి ఇప్పుడు అన్ క్యాప్డ్. అదేంటి ధోనీ.. రిటైరై నాలుగేళ్లే కదా అయింది అనుకోవచ్చు. కానీ, అతడు చివరిగా మ్యాచ్ ఆడింది 2019 వన్డే ప్రపంచ కప్ లో. ఆ తర్వాత ఏడాదిపైగా మౌనంగా ఉండి రిటైర్మెంట్ ప్రకటించాడు. దీన్నిబట్టి చూస్తే ధోనీ జాతీయ జట్టుకు ఆడక ఐదేళ్లు.

కాంట్రాక్టూ లేదు.. దేశానికి ఆడలేదు..

ఐపీఎల్ 18కి సంబంధించి బీసీసీఐ తీసుకొచ్చిన కొత్త నిబంధన ప్రకారం ఏ భారత ఆటగాడైనా ఐపీఎల్ సీజన్ కు ముందు అయిదేళ్లు అంతర్జాతీయ క్రికెట్ తుది జట్టు (టెస్టు, వన్డే, టీ20)లో లేకున్నా.. బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ పొందలేకపోయినా.. అతడిని అన్ క్యాప్డ్ ప్లేయర్ అని భావిస్తారు. ఇది భారత ఆటగాళ్లకు మాత్రమే. కాగా, ధోనీ గత సీజన్ లోనే కొన్ని మ్యాచ్ లకు దూరమయ్యాడు. వికెట్ కీపర్ గా వేలాది మ్యాచ్ లలో మోకాళ్లపై నిలిచిన ధోనీ మోకాలి గాయంతో అతడు ఇబ్బంది పడుతున్నాడు. సీజన్ ముగిశాక సర్జరీ చేయించుకున్నాడు. కాగా, తన భవిష్యత్ పై మాట్లాడుతూ.. ఐపీఎల్ రిటెన్షన్ నిబంధనలు వెలువడిన తర్వాత నిర్ణయం తీసుకుంటానన్నాడు. ఆ నిబంధనలు వెల్లడైన ప్రకారం చూస్తే..చెన్నై సూపర్ కింగ్స్ ధోనీని రిటైన్ చేసుకొనే అవకాశం ఉంది. అయితే, అది కేవలం రూ.4 కోట్లకే. ఎందుకంటే ధోనీ అన్ క్యాప్డ్ కాబట్టి.

ఈ రూల్ ధోనీ కోసమేనా?

టీమ్ ఇండియా మాజీ క్రికెటర్ ఐపీఎల్ రూల్స్ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ధోనీ కోసం రూల్స్ మారుతూనే ఉంటాయన్నాడు. అన్ క్యాప్డ్ ను మనసులో ఉంచుకుని అతడిలా మాట్లాడాడు. ధోనీ ఫిట్ గా ఉన్నాడని చెబుతూనే.. అతడు ఆడాలని కోరుకున్నంత కాలం ఐపీఎల్ రూల్స్ మారుతైనే ఉంటాయన్నాడు.

ఐదేళ్లు కాదు మూడేళ్లయితే..

అన్ క్యాప్డ్ ప్లేయర్ గా పరిగణించడానికి ఐదేళ్ల సమయం కంటే.. మూడేళ్ల గడువు విధించాల్సిందని సన్ రైజర్స్ హైదరాబాద్ మాజీ కోచ్ టామ్ మూడీ అంటున్నాడు. అయితే, అన్ క్యాప్డ్ నిబంధన టోర్నీకి మేలే చేస్తుందని వ్యాఖ్యానించాడు. ఆటగాడిలో సత్తా ఉంటే.. సుదీర్ఘకాలం కొనసాగే అవకాశాలు కల్పిస్తుందని తెలిపాడు. ధరల విషయంలో వారిని రిటైన్ చేసుకోవడం కష్టం చేస్తే జట్లకు ఇబ్బందికరంగా మారుతుందని పేర్కొన్నాడు. కొందరు ఆటగాళ్లు తమతమ జట్లకు ప్రత్యేక గుర్తింపుగా మారారని.. చెన్నై విషయంలో ధోనీనే దీనికి నిదర్శమని ప్రస్తావించాడు. మొత్తానికి అన్ క్యాప్డ్ నిబంధన కథేమిటో.. ధోనీ అసలు వచ్చే సీజన్ ఆడతాడో లేదో.. నవంబరులో జరిగే ఐపీఎల్ మెగా వేలంలో తేలనుంది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No3-168, Pedda Brahmanagaraveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:09246033999, 9238823339, 8099966647, Printed at Kumar Publication, H.No 9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com